పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 శుక్రవారం 11-09-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## చైనా అధ్యక్షుడి పర్యటనకు రంగం సిద్ధం? కీలక భేటీలో దోవల్

- బ్రిక్స్ సదస్సు కోసం భారత్‌కు రానున్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్
- సెప్టెంబర్ 12, 13 తేదీల్లో పర్యటనకు అవకాశం
- ఏడేళ్ల తర్వాత భారత్‌లో అడుగుపెట్టనున్న జిన్‌పింగ్
- సరిహద్దు అంశాలపై చర్చల కోసం బీజింగ్‌లో అజిత్ దోవల్
- చైనా విదేశాంగ మంత్రితోనూ భేటీ కానున్న జాతీయ భద్రతా సలహాదారు



చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ త్వరలో భారత్‌లో పర్యటించే అవకాశం ఉంది. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరగనున్న బ్రిక్స్ (దీ=×జూ) సదస్సులో పాల్గొనేందుకు ఆయన సెప్టెంబరు 12, 13 తేదీల్లో ఇక్కడికి రానున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన ఖరారైతే, దాదాపు ఏడేళ్ల సుదీర్ఘ

## యుద్ధానికి ముగింపు పలుకుదాం.. ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడి సందేశం

- శక్తిమంతంగా, గౌరవంగా ఉన్నప్పుడే ముగించడం మేలని వ్యాఖ్య
- అమెరికాను ప్రపంచమంతా ద్వేషిస్తోందన్న పెజెష్కియాన్
- కొనసాగుతున్న ప్రతిష్టంభన.. మధ్యవర్తిత్వం చేస్తున్న ఒమన్



అమెరికాతో నెలల తరబడి కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలని ఇరాన్ పిలుపునిచ్చింది. తాము శక్తిమంతమైన, గౌరవప్రదమైన స్థితిలో ఉన్నప్పుడే యుద్ధాన్ని ముగించడం మేలని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "మనం

## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేరు కానీ విదేశీ విద్య అందిస్తారంట!



- ఫీజు బకాయిలు అందకపోవడంతో విద్యార్థులు మానసిక క్షోభకు గురవుతున్నారన్న ఆవేదన
- బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్న సంజయ్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. - మిగతా 2 లో

## ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?



- 22ఏ బాధితుల సమావేశానికి హాజరైన హరీశ్ రావు
- లక్షలాది మందికి కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపాటు
- పొంగులేటి అత్యాశ ఆయన దుఃఖానికి కారణమవుతుందని వ్యాఖ్య

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ - మిగతా 2 లో

# ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్ర
# కేసీఆర్‌పై అసెంబ్లీలో రేవంత్ ఆరోపణలు

- స్పీకర్‌ను దూషించడంపై రేవంత్ ఆగ్రహం
- ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధమని వెల్లడి
- బీఆర్ఎస్ సభ్యులను ఉసిగొలిపారని విమర్శ
- స్పీకర్‌కు కేసీఆర్ క్షమాపణ చెప్పలేదని వ్యాఖ్య

అసెంబ్లీ స్పీకర్‌ను దూషించిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌పై మాటల దాడికి పాల్పడటం పార్లమెంట్, ముంబయి, పుల్వామా దాడులతో సమానమని వ్యాఖ్యానించారు. ప్రజాసమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్




ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్రకు తెరతీశారని ఆరోపించారు. శాసనసభలో బుధవారం మాట్లాడిన సీఎం.. స్పీకర్ స్థానాన్ని, ఆయన తల్లిని అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్పీకర్‌ను దూషించిన ఘటనను సభ్యులంతా ముక్తకంఠంతో ఖండించారని తెలిపారు. ఇలాంటి ఘటన తర్వాత కేసీఆర్ స్వయంగా స్పీకర్‌తో మాట్లాడి క్షమాపణలు చెబుతారని ప్రజాస్వామ్యవాదులు భావించారని అన్నారు.

# బెంగళూరులో విజృంభిస్తున్న హెచ్1ఎన్1.. ఢిల్లీ కంటే తీవ్రమా?

- ఢిల్లీ, బెంగళూరు నగరాల్లో పెరుగుతున్న హెచ్1ఎన్1 కేసులు
- బెంగళూరు వాతావరణం వల్లే వ్యాధి వ్యాప్తి ఎక్కువ కాలం
- ఇది కొత్త రకం వైరస్ కాదని స్పష్టం చేసిన ఐసీఎంఆర్
- యాంటీబయాటిక్స్ సొంతంగా వాడొద్దని వైద్యుల హెచ్చరిక
- వ్యాక్సినేషన్‌తో వ్యాధి తీవ్రతను తగ్గించుకోవచ్చని సూచన




దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, బెంగళూరులలో హెచ్1ఎన్1 (స్వైన్ ఫ్లూ) కేసులు పెరుగుతున్నప్పటికీ, బెంగళూరులో పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉందని చెప్పలేమని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది



- సుంకాలే తనకెంతో ఇష్టమైన పదమని చెప్పిన అమెరికా అధ్యక్షుడు
- విదేశీ కంపెనీలు అమెరికాలోనే కార్ల ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నాయని వెల్లడి
- టారిఫ్‌ల వల్లే దేశంలోకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరణ
- డెమొక్రాట్లు గెలిస్తే పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని హెచ్చరిక

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన టారిఫ్‌ల (సుంకాలు) విధానాన్ని బలంగా సమర్థించుకున్నారు. దిగుమతులపై విధించిన సుంకాల - మిగతా 2 లో

## సెప్టెంబర్ 1 నుంచి విమానాశ్రయాల్లో కొత్త రూల్

ఇకపై అంతా డిజిటల్!



- ఇమ్మిగ్రేషన్ కౌంటర్ల వద్ద ఫిజికల్ బోర్డింగ్ పాస్ తప్పనిసరి కాదు
- డిజిటల్ లేదా ఈ-బోర్డింగ్ పాస్‌తోనే క్లియరెన్స్ పొందవచ్చు
- బోర్డింగ్ పాస్‌పై స్టాంపింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసిన ప్రభుత్వం
- దేశంలోని అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఈ మార్పులు అమలు

విదేశాలకు ప్రయాణించే భారతీయులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. - మిగతా 2 లో

## ఆయుర్వేద చికిత్స కోసం కేరళ చేరుకున్న పవన్ కల్యాణ్



- భుజానికి ఆయుర్వేద వైద్యం చేయించుకోనున్న పవన్
- త్రిసూర్ సమీపంలోని ఆసుపత్రిలో ప్రత్యేక థెరపీ
- ఇటీవలే భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న జనసేనాని
- కొచ్చి విమానాశ్రయం నుంచి నేరుగా ఆసుపత్రికి పయనం

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కేరళ చేరుకున్నారు. - మిగతా 2 లో

# ఏపీలో కీలక రహదారికి కేంద్రం నిధులు మంజూరు

- గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు
- ఎన్డీఏ డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రెన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి అన్న సీఎం చంద్రబాబు
- ఏపీలో జాతీయ రహదారికి రూ. 840 కోట్లు మంజూరు చేసిన కేంద్రం
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి
- పోలవరం, గోదావరి ఘాట్లకు మెరుగుపడనున్న కనెక్టివిటీ
- రైతులు, భక్తులకు లబ్ధి చేకూరుస్తుందని హర్షం




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కీలకమైన జాతీయ రహదారి

## నారా లోకేశ్ విద్యార్థుల్లో విద్యార్థిగా టీచర్లలో టీచర్ గా..!



- విద్యావ్యవస్థలోని సమస్యలను తెలుసుకునేందుకు మంత్రి లోకేశ్ వినూత్న ప్రయత్నం
- విద్యార్థులతో విద్యార్థిలా, ఉపాధ్యాయులతో ఉపాధ్యాయుడిలా మమేకం
- విశాఖలో ఆధునికీకరించిన పాఠశాలను ప్రారంభించి, విద్యార్థులతో సరదాగా ముచ్చట
- విజయనగరంలో ఉపాధ్యాయులతో కలిసి కెమిస్ట్రీ క్లాస్‌లో కూర్చున్న వైనం

విద్యావ్యవస్థలో క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ - మిగతా 2 లో

## ఆయుర్వేద చికిత్స కోసం కేరళ చేరుకున్న పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి – ఇటీవల ముంబైలో శస్త్రచికిత్స చేయించుకున్న తన కుడి భుజానికి తదుపరి చికిత్సలో భాగంగా ఆయన ఆయుర్వేద వైద్యాన్ని ఆశ్రయించారు. శనివారం సాయంత్రం కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్న ఆయన, అక్కడి నుంచి నేరుగా త్రిస్సూర్ బయలుదేరి వెళ్లారు. త్రిస్సూర్ సమీపంలో ఉన్న ఒక ప్రముఖ ఆయుర్వేద వైద్యశాలలో పవన్ కల్యాణ్ చేరారు. అక్కడ ప్రత్యేక థెరపీ ద్వారా ఆయనకు చికిత్స అందించనున్నారు. కొంతకాలంగా భుజం నొప్పితో బాధపడుతున్న పవన్ కల్యాణ్‌కు ఇటీవలే శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. దానికి కొనసాగింపుగా, పూర్తిస్థాయిలో కోలుకునేందుకు ఆయన ఈ ఆయుర్వేద చికిత్స తీసుకోనున్నట్లు సమాచారం. ఈ పర్యటన పూర్తిగా వ్యక్తిగతమైనదని, చికిత్స పూర్తయ్యే వరకు ఆయన వైద్యుల పర్యవేక్షణలోనే ఉండనున్నారని తెలుస్తోంది. పవన్ కల్యాణ్ వెంట పార్టీకి చెందిన కొందరు ముఖ్య నేతలు కూడా కేరళ వెళ్లినట్లు సమాచారం.ఐ

## తెలంగాణ విద్యార్థులంటే లెక్కలేదా?.. రాహుల్ గాంధీపై కేటీఆర్, కవిత ఫైర్

మొదటిపేజీ తరువాయి – ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో విద్యార్థుల కోసం ధర్నా చేసిన రాహుల్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన తెలంగాణలో జరుగుతున్న దాడులపై స్పందించకపోవడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని వారు ఆరోపించారు. శుక్రవారం కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ రాహుల్ గాంధీ తీరును తప్పుబట్టారు. "దేశంలో రెండు రకాల భారతాలు ఉన్నాయి. ఒకచోట విద్యార్థులపై లాఠీచార్జ్ జరిగితే రాహుల్ గాంధీ ప్రశ్నిస్తారు, ధర్నాలు చేస్తారు. కానీ, కాంగ్రెస్ పాలనలో ఉన్న తెలంగాణలో విద్యార్థులను ఈడ్చుకెళ్తూ, గొంతు పట్టుకొని హింసిస్తున్నా పట్టించుకోరు. ఢిల్లీ తరహాలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తారా? లేక తెలంగాణ విద్యార్థులంటే మీకు లెక్కలేదా?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఇదే అంశంపై ఎమ్మెల్సీ కవిత కూడా స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 19న మహబూబాబాద్‌లో పాలిటెక్నిక్ విద్యార్థి గొంతును ఓ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పట్టుకున్న వీడియోను ప్రస్తావిస్తూ ఆమె విమర్శలు గుప్పించారు. "ఢిల్లీ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎఫ్ఐఆర్ కోసం వెళ్లిన రాహుల్, తెలంగాణ ఘటనలపై ఎందుకు మౌనం వహిస్తున్నారు? ఇక్కడి విద్యార్థులను నేరస్థుల్లా చూస్తున్నారు. ఢిల్లీకి మీ ఆవేశం, తెలంగాణకు మీ మౌనం.. విద్యార్థులు మీ నుంచి ఇంతకంటే మెరుగైన తీరును ఆశిస్తున్నారు" అని కవిత అన్నారు.ఐ

## మంత్రి కొండా సురేఖపై వేటుకు రంగం సిద్ధం?

మొదటిపేజీ తరువాయి – విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆమె కుమార్తె చేసిన వ్యాఖ్యల వివాదం, పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత ఈ మేరకు అధికారిక ప్రక్రియ ప్రారంభం కానుంది. కొండా సురేఖ కుమార్తె సుస్మిత ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని అహంకారిగా అభివర్ణిస్తూ, తెలంగాణ కాంగ్రెస్‌ను 'తెలుగుదేశం కాంగ్రెస్'గా మార్చేశారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సురేఖకు షోకాజ్ నోటీసు ఇవ్వగా, తన కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమని, వాటితో తనకు సంబంధం లేదని ఆమె బదులిచ్చారు. అయితే, కుమార్తె వ్యాఖ్యలను ఖండించకపోవడం, సీఎం పాల్గొన్న కార్యక్రమాలకు గైర్హాజరు కావడం వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఈ పరిణామాల మధ్య, ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాలకు చెందిన సుమారు 20 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుక్రవారం సమావేశమయ్యారు. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి, పార్టీ నుంచి తక్షణమే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఇలయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశం వంటి నేతలు మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే అంతర్గత విమర్శలపై కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే సురేఖపై చర్యలకు ఉపక్రమించినట్లు సమాచారం. ఈ నిర్ణయాన్ని అధిష్ఠానం ఇప్పటికే సీఎంకు తెలియజేసింది. సీఎం తిరిగి రాగానే గవర్నర్‌కు సిఫార్సు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం తిరిగి రానున్నారు. ఆయన వచ్చాక తుది నిర్ణయం తీసుకుంటారు.

## సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

అయితే, ఈ సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయి, సభా అజెండా ఏమిటన్న అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించే అవకాశం ఉంది. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కోరుతూ సభలో తీర్మానం చేయనున్నారు. అనంతరం దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపి, పార్లమెంటులో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టాలని కోరనున్నారు. చట్టసభల్లో యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ మార్పును ప్రతిపాదిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే పేర్కొన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి పనులపై కూడా ముఖ్యమంత్రి ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆయన ఎమ్మెల్యేలను ఆదేశించారు. భూసేకరణలో జాప్యం జరిగితే ప్రాజెక్టుల నిర్మాణం నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూసేకరణ, పునరావాసం, అటవీ శాఖ అనుమతులకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్యే తమ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?

మొదటిపేజీ తరువాయి – రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన 22ఏ (22ఎ) బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానందతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తప్పు చేసింది ప్రభుత్వమైతే, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని ప్రశ్నించారు. వందలాది కాలనీల అధ్యక్షులు, వేలాది మంది బాధితులు తమ భూములను నిషేధిత 22ఏ జాబితాలో పెట్టారంటూ ఆవేదనతో ఇక్కడికి వచ్చారని హరీశ్ రావు పేర్కొన్నారు. "భూములను 22ఏలో పెట్టడం మీ వంతు.. మళ్లీ వాటిని తొలగించుకోవడానికి దరఖాస్తులు పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరగడం ప్రజల వంతా?" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సూటిగా నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పును వెంటనే సవరించాల్సిన బాధ్యత మంత్రిపైనే ఉందన్నారు. లక్షలాది మంది ఆస్తులను రాత్రికి రాత్రి 22ఏ జాబితాలో చేర్చి, ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపడ్డారు. 30 శాతం కమీషన్ల దురాశతోనే ఈ భూములన్నింటినీ 22ఏలో పెట్టారంటూ హరీశ్ రావు ఆరోపించారు. మంత్రి అత్యాశ ఏదో ఒకరోజు ఆయన దుఃఖానికి కారణమవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ కుట్రల వల్ల లక్షలాది మంది జీవితాలు నాశనమవుతున్నాయని... పిల్లల పెళ్లిళ్లు ఆగిపోతున్నాయని, దవాఖాన ఖర్చుల కోసం ఆస్తులను బ్యాంకుల్లో కుదువ పెడదామంటే బ్యాంకులు సైతం తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాపర్టీల విలువలు పడిపోయి, అప్పు పుట్టక, ఆస్తులు అమ్ముకోలేక బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. కాబట్టి ప్రజలతో ఆన్‌లైన్ దరఖాస్తులు పెట్టించకుండా, ప్రభుత్వం వెంటనే ఈ 22ఏ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేరు కానీ విదేశీ విద్య అందిస్తారంట!

మొదటిపేజీ తరువాయి – రాష్ట్రంలో ఉన్న విద్యా సంస్థలకే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని... అలాంటప్పుడు విదేశీ విద్యను అందిస్తామని, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రాష్ట్రానికి రప్పిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఫీజు బకాయిలు అందకపోవడంతో రాష్ట్రంలో అనేక కళాశాలలు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయని బండి సంజయ్ తెలిపారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని, అయినా సీఎంకు పట్టకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. బకాయిలు అడిగిన కళాశాల యాజమాన్యాలను బెదిరించడం తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదని, ఈ రీయింబర్స్‌మెంట్ నిలిచిపోవడం వల్ల ముఖ్యంగా దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకేసారి (వన్ టైం సెటిల్‌మెంట్) బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశారు. హామీలు ఇచ్చి మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతోందని విమర్శించారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించే వరకు తమ పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో తలెత్తే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## నారా లోకేశ్.. విద్యార్థుల్లో విద్యార్థిగా.. టీచర్లలో టీచర్ గా..! ఫొటోలు ఇవిగో!



మొదటిపేజీ తరువాయి – మంత్రి నారా లోకేశ్ అనుసరిస్తున్న వినూత్న పంథా అందరినీ ఆకట్టుకుంటోంది. సంప్రదాయ పర్యటనలకు భిన్నంగా, ఎలాంటి ఆర్భాటాలు లేకుండా ఆయన నేరుగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మమేకమవుతున్నారు. వారిలో ఒకరిగా కలిసిపోయి, సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడికక్కడే పరిష్కారాలకు చొరవ చూపుతున్నారు. "ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్" రూపకల్పనే లక్ష్యంగా ఆయన చేస్తున్న ఈ ప్రయత్నం విద్యావర్గాల్లో కొత్త ఆశలు రేపుతోంది. విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గంలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివీస్ సంస్థ సహకారంతో ఆధునీకరించిన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. గతంలో తాను ఈ పాఠశాలను సందర్శించినప్పుడు క్రీడా మైదానం మోకాలి లోతు నీటిలో ఉండటాన్ని గమనించారు. విద్యార్థుల ఇబ్బందులను అర్థం చేసుకుని, దివీస్ యాజమాన్యంతో మాట్లాడి అత్యాధునిక సౌకర్యాలతో పాఠశాలను అభివృద్ధి చేసేలా ఒప్పించారు. నేడు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మారిన తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆధునాతన ప్లేగ్రౌండ్‌ను చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ప్రసంగాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు మైక్ అందించి వారి అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకున్నారు. వారు అడిగిన సరదా ప్రశ్నలకు అంతే ఉత్సాహంగా సమాధానాలిచ్చి వారిలో ఒకరిగా కలిసిపోయారు. అనంతరం విజయనగరం పర్యటనలోనూ లోకేశ్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. దాసన్నపేట బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. అక్కడ ఉపాధ్యాయులకు కెమిస్ట్రీపై పునశ్చరణ తరగతులు జరుగుతుండగా, వారికి ఎలాంటి ఆటంకం కలిగించకుండా నిశ్శబ్దంగా వెళ్లి ఉపాధ్యాయుల మధ్య కూర్చున్నారు. శ్రద్ధగా పాఠం వింటూనే, విరామ సమయంలో వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన అంశాలపై తక్షణమే ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కార మార్గాలను అన్వేషించారు. మంత్రి హోదాను పక్కనపెట్టి, క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకునేందుకు లోకేశ్ అనుసరిస్తున్న ఈ ఆచరణాత్మక విధానంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది సమస్యల పరిష్కారం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని అభిప్రాయపడుతున్నారు.

# ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి – ప్రభుత్వ ప్రాధాన్యతలైన మౌలిక సదుపాయాల కల్పన, విద్య, సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, "స్వర్ణాంధ్రప్రదేశ్2047" లక్ష్యాలకు అనుగుణంగా ఈ పోస్టుల భర్తీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 10,060 పోస్టులను నాలుగు దశల్లో భర్తీ చేయనుండగా, వాటి షెడ్యూల్ కింది విధంగా ఉంది:

మొదటి విడత: 1,523 పోస్టులు (ఇప్పటికే ఉన్నత విద్యా శాఖ 2026 మే 15న నోటిఫికేషన్ జారీ చేసింది).

రెండో విడత: 3,231 పోస్టులు (నోటిఫికేషన్ తేదీ: 2026 సెప్టెంబర్ 15).

మూడో విడత: 2,311 పోస్టులు (నోటిఫికేషన్ తేదీ: 2026 అక్టోబర్ 15).

నాలుగో విడత: 2,995 పోస్టులు (నోటిఫికేషన్ తేదీ: 2026 అక్టోబర్ 15).

ఇప్పటికే తొలి దశ నోటిఫికేషన్ జారీ కాగా, మిగతా మూడు దశల వివరాలు ఇవిగో!

రెండో విడత: 3,231 పోస్టులు (నోటిఫికేషన్: 2026 సెప్టెంబర్ 15)

సెప్టెంబర్‌లో జారీ చేయనున్న ఈ నోటిఫికేషన్‌లో గ్రూప్-1 సర్వీసులతో పాటు పోలీస్ శాఖలో అత్యధిక పోస్టులు ఉన్నాయి.

సెప్టెంబర్‌లో జారీ చేయనున్న ఈ నోటిఫికేషన్‌లో గ్రూప్-1 సర్వీసులతో పాటు పోలీస్ శాఖలో అత్యధిక పోస్టులు ఉన్నాయి.

గ్రూప్-1 సర్వీసులు (149 పోస్టులు): డిప్యూటీ కలెక్టర్: 11 డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ): 36 అసిస్టెంట్ కమిషనర్ (ఎస్టీ): 14 మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-××: 12 డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్: 35 డిప్యూటీ రిజిస్ట్రార్ (సహకార శాఖ): 10

ఇతర కీలక పోస్టులు (3,082): పోలీస్ శాఖ: సివిల్ ఎస్సై (182), ఏఆర్ ఎస్సై (116), సివిల్ కానిస్టేబుల్స్ (542), ఏఆర్ కానిస్టేబుల్స్ (205), కమ్యూనికేషన్ కానిస్టేబుల్స్ (200), ఏపీఎస్పీ ఎస్సై (71), ఏపీఎస్పీ కానిస్టేబుల్స్ (80) సహా మొత్తం 1,500కు పైగా పోస్టులున్నాయి.

ఇతర శాఖలు: వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (164), అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (196), ఫైర్‌మెన్ (158), జైలు వార్డర్లు (171), హార్టికల్చర్ ఆఫీసర్ (45), ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-××× (దేవాదాయ శాఖ) (104).

మూడో విడత: 2,311 పోస్టులు (నోటిఫికేషన్: 2026 అక్టోబర్ 15)

ఈ దశలో గ్రూప్-2, ఇంజనీరింగ్, ప్రొహిబిషన్ శాఖల్లోని కీలక పోస్టులను భర్తీ చేయనున్నారు.

గ్రూప్-2 సర్వీసులు (673 పోస్టులు): డిప్యూటీ తహశీల్దార్: 200 డిప్యూటీ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్: 176 గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ ఆఫీసర్ (జీఎస్టీఓ): 40 ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సబ్-ఇన్‌స్పెక్టర్: 25 సబ్-రిజిస్ట్రార్ గ్రేడ్-××: 7 సచివాలయం, హెచ్ఓడీలలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు, అకౌంటెంట్లు.

ఇంజనీరింగ్, ఇతర పోస్టులు (1,638): అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఏఈఈ): ఇరిగేషన్ (224), పంచాయతీరాజ్ (100), గ్రామీణ నీటి సరఫరా (73), ఆర్‌డబీ (75) సహా పలు శాఖల్లో మొత్తం 428 పోస్టులు.

విద్యుత్ సంస్థల్లో ఏఈఈలు: ఏపీ ట్రాన్స్‌కో (200), ఏపీ జెన్‌కో (100), డిస్కంలు (మొత్తం 329) కలిపి 629 పోస్టులు.

ఇతరాలు: ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కానిస్టేబుల్ (400), అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (50).

నాలుగో విడత: 2,995 పోస్టులు (నోటిఫికేషన్: 2026 అక్టోబర్ 15)

ఈ విడత దాదాపు పూర్తిగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి (మెగా డీఎస్సీ) కేటాయించారు.

పాఠశాల విద్యా శాఖ (2,991 పోస్టులు): సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ), స్కూల్ అసిస్టెంట్లు, ఇన్‌స్ట్రక్టర్లు, డీఈవో పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు. సబ్జెక్టుల వారీగా ఖాళీల వివరాలను సంబంధిత డీఎస్సీ నోటిఫికేషన్‌లో ప్రకటిస్తారు.

**వయోజన విద్య: అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు 4 ఉన్నాయి.**

ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సంబంధిత శాఖలు వెంటనే ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లు, అర్హతలకు సంబంధించిన సమాచారాన్ని నియామక సంస్థలకు అందించాలని ఆదేశించారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్, రిజర్వేషన్ పాలసీ, సర్వీస్ రూల్స్‌ను కచ్చితంగా పాటిస్తూ నియామక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ భారీస్థాయి నియామక ప్రకటనతో రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులలో కొత్త ఆశలు చిగురించాయి..

## ఏపీలో కీలక రహదారికి కేంద్రం నిధులు మంజూరు



మొదటిపేజీ తరువాయి – అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఎన్డీఏ డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం, మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధిని అందిస్తోందని చంద్రబాబు కొనియాడారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారి-365దీదీ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం రూ.840.41 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మంగళవారం ఎక్స్ వేదికగా ప్రకటించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కేంద్రమంత్రి గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా పోలవరం ప్రాజెక్టుకు రవాణా సౌకర్యం మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. దీనివల్ల పొగాకు, చెరకు, పామాయిల్, ఆక్వా రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్లకు వేగంగా తరలించేందుకు వీలు కలుగుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా బుట్టాయిగూడెం--ఎల్ఎన్‌డీ పేట, పత్తిసీమ--కొవ్వూరు మధ్య 45.09 కిలోమీటర్ల మేర రహదారిని పేవ్ షోల్డర్స్‌తో రెండు వరుసలుగా విస్తరించనున్నారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య వాణిజ్య సంబంధాలు బలపడతాయని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం లభిస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నాటికి భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ రహదారి నిర్మాణం దోహదపడుతుందని తెలిపారు. కేంద్రమంత్రి గడ్కరీ తన ప్రకటనలో, ఈ రహదారి విస్తరణతో పోలవరం ప్రాజెక్టుతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయపరంగా కీలకమైన ఈ ప్రాంతంలో ఉత్పత్తుల రవాణా వేగవంతం కావడం వల్ల రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా, గోదావరి నది వెంబడి ఉన్న పుణ్యక్షేత్రాలకు, స్నానఘట్టాలకు భక్తులు సులభంగా చేరుకునేందుకు ఈ రహదారి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంతంలో వ్యవసాయం, పర్యాటకం, వాణిజ్యం, తీర్థయాత్రలతో పాటు సామాజిక-ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు అవుతుందని కేంద్రం భావిస్తోంది.

## బెంగళూరులో విజృంభిస్తున్న హెచ్1ఎన్1.. ఢిల్లీ కంటే తీవ్రమా?




మొదటిపేజీ తరువాయి – రెండు నగరాల మధ్య నిఘా వ్యవస్థ, పరీక్షల నిర్వహణ తీరు, వాతావరణ పరిస్థితుల్లోని వ్యత్యాసాల కారణంగానే కేసుల సంఖ్యలో ఈ తేడాలు కనిపిస్తున్నాయని వారు వివరిస్తున్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈ ఏడాది ఆగస్టు 20 నాటికి ఢిల్లీలో 1,777 కేసులు నమోదయ్యాయి. మరోవైపు, బెంగళూరులోని ఒక పాఠశాలలో 500 మందికి పైగా విద్యార్థులు, సిబ్బంది ఫ్లూ లక్షణాలతో బాధపడగా, వారిలో ఇద్దరికి స్వైన్ ఫ్లూ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అయితే, ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్నది కొత్త రకం వైరస్ కాదని, అందుబాటులో ఉన్న వ్యాక్సిన్‌ల ద్వారా నివారించదగ్గ పాత స్ట్రెయిన్ మాత్రమేనని ఐసీఎంఆర్ స్పష్టం చేసింది. బెంగళూరు వాతావరణం కారణంగా ఇక్కడ శ్వాసకోశ సంబంధిత వైరల్ ఇన్ఫెక్షన్లు ఎక్కువ కాలం ప్రభావాన్ని చూపుతాయని ఆస్టర్ వైట్‌ఫీల్డ్ హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ ఐశ్వర్య తెలిపారు. సాధారణంగా జూన్ నెలలో ప్రారంభమయ్యే ఈ కేసులు, జనవరి-ఫిబ్రవరి వరకు కొనసాగుతాయని, దీనివల్ల వ్యాధి వ్యాప్తి సుదీర్ఘకాలం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం పొడి దగ్గు, గొంతు నొప్పి, జ్వరం, కండరాల నొప్పులు, తీవ్రమైన నీరసం వంటివి ప్రధాన లక్షణాలుగా కనిపిస్తున్నాయి. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులతో పాటు ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాల సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. లక్షణాలు తీవ్రంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని, సొంతంగా యాంటీబయాటిక్స్ వాడకూడదని హెచ్చరిస్తున్నారు. వ్యాక్సినేషన్ తీసుకోవడం ద్వారా వ్యాధి తీవ్రతను, ఆసుపత్రిలో చేరాల్సిన ముప్పును తగ్గించుకోవచ్చని వారు స్పష్టం చేస్తున్నారు.

## టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది



మొదటిపేజీ తరువాయి – వల్లే అమెరికా అత్యంత ధనిక దేశంగా మారిందని, విదేశీ కంపెనీలు తమ తయారీ యూనిట్లను అమెరికాకు తరలించాల్సి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. సౌత్ కరోలినాలోని మిర్టిల్ బీచ్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ ర్యాలీలో ట్రంప్ ప్రసంగించారు. "నాకు అత్యంత ఇష్టమైన పదం టారిఫ్. ఆ పదాన్ని నేను ప్రేమిస్తున్నాను. అది మనల్ని విపరీతంగా ధనవంతుల్ని చేసింది" అని వ్యాఖ్యానించారు. సుంకాల విధానం వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా, అమెరికన్లకు ఉద్యోగాలు కూడా లభిస్తున్నాయని ఆయన తెలిపారు. విదేశీ కార్ల తయారీ కంపెనీలకు తాను ఒకటే చెబుతున్నానని ట్రంప్ అన్నారు. "అమెరికాకు కార్లను ఎగుమతి చేయాలంటే 25 శాతం సుంకం కట్టాలి. అది సాధ్యం కాదంటే, ఇక్కడికే వచ్చి మీ కార్ల ఫ్యాక్టరీలను నిర్మించుకోవాలి. ఇప్పుడు సౌత్ కరోలినాలో అదే జరుగుతోంది" అని ఆయన వివరించారు. ఈ విధానం వల్ల దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ పెట్టుబడులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ విధానాల వల్ల అమెరికాలోకి సుమారు 19.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయని ట్రంప్ తెలిపారు. దేశవ్యాప్తంగా వందల, వేల సంఖ్యలో ఫ్యాక్టరీలు నిర్మిస్తుండటంతో నిర్మాణ రంగంలో ఉద్యోగాలు భారీగా పెరిగాయని అన్నారు. నవంబర్‌లో జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలిస్తే తాను తెచ్చిన పన్ను, వాణిజ్య విధానాలు తలకిందులవుతాయని, ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్‌లో రిపబ్లికన్ల నియంత్రణ కొనసాగేందుకు తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

# చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడవాలి

సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము గళ్ళరాజు..



**మహేశ్వరం సెప్టెంబర్ 10, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** కేతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని కందుకూరు మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కొమ్ము గళ్ళ రాజు ఐలమ్మ చిత్రపటాన్ని పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు, గడీల దొరల అకృత్యాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా అండతో ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఐలమ్మ పాత్ర ఘనమైనదని అన్నారు. ఐలమ్మ నా భూమిలో పండిన పంట నాదే' అంటూ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆమె ధైర్యం, తెగువ నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. పీడిత ప్రజల హక్కుల కోసం, శ్రామిక వర్గాల విముక్తి కోసం కమ్యూనిస్టులుగా రాజీలేని పోరాటాలు చేయడమే ఆ వీరనారికి మనం అర్పించే ఘనమైన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సంసన్, రాహుల్, రవి, మరియమ్మ, కవిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండలో డిజిటల్ పంట సర్వే పరిశీలన

డిజిటల్ ద్వారా భవిష్యత్తులో మద్దతు ధరకు పంటల కొనుగోలు ఉంటుందని వెల్లడి



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు వలంటీర్ల సహకారంతో ఈ వాన కాలం సీజన్ నుండి క్షేత్రస్థాయిలో డిజిటల్ పంట సర్వేను 100 శాతం అమలుపరుస్తుందని బాల్కొండ వ్యవసాయ విస్తరణ అధికారిని రేష్మ తెలిపారు. బుధవారం రోజు మండల కేంద్రంలోని శివారులో జరుగుతున్న డిజిటల్ పంట సర్వే తీరును క్షేత్రస్థాయిలో వాలంటీర్లు మరియు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ బాల్కొండ క్లస్టర్ పరిధిలోని ప్రతీ గ్రామంలో కూడా డిజిటల్ పంట సర్వే అమలు చేస్తున్నామని, ఆయా గ్రామాల రైతులు వలంటీర్ల సహకారంతో తమ పంటలను ఆన్ లైన్ చేయించుకోవాలని సూచించారు. డిజిటల్ పంట సర్వే సెప్టెంబర్ నెల ఆఖరుకి ముగుస్తుందని,ఈ సర్వే వివరాల ఆధారంగానే భవిష్యత్తులో మద్దతు ధరకు పంటల కొనుగోలు ఉంటుందని, అందువల్ల రైతులు సర్వే వాలంటీర్లకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ పంట సర్వే పకడ్బందీగా జరిగేలా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్లు అజయ్, మహేష్,పలువురు రైతులు పాల్గొన్నారు.

# వేంపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నివాళులు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలోని వేంపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భూమి,బుక్తి,వెట్టి చాకిరి విముక్తి కోసం ఆమె పోరాడిన స్ఫూర్తిని కొనియాడారు. గ్రామంలోని ప్రతి మహిళ ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేష్ యాదవ్,వార్డ్ సభ్యులు, మల్లయ్య, శేఖర్,రానా ప్రతాప్,కారోబార్ కిషోర్,రజక సంగ సభ్యులు ముకేశ్, శ్రీనివాస్,సంతోష్ పలువురు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# వన్నెల్ బి గ్రామంలో డిజిటల్ పంట సర్వే పరిశీలన



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని వన్నెల్ (బి) గ్రామంలో జరుగుతున్న డిజిటల్ పంట సర్వే తీరును క్షేత్రస్థాయిలో వాలంటీర్లు రైతులతో కలిసి ఎమ్ఏఓ లావణ్య పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్కొండ క్లస్టర్ పరిధిలోని ప్రతీ గ్రామంలో కూడా డిజిటల్ పంట సర్వే అమలు చేస్తున్నామని,ఆయా గ్రామాల రైతులు వాలంటీర్ల సహకారంతో తమ పంటలను ఆన్ లైన్ చేపించుకోవాలని సూచించారు. డిజిటల్ పంట సర్వే సెప్టెంబర్ నెల ఆఖరుకి ముగుస్తుందని, ఈ సర్వే వివరాల ఆధారంగానే భవిష్యత్తులో మద్దతు ధరకు పంటల కొనుగోలు ఉంటుంది కావున రైతులు సర్వే వాలంటీర్లకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ పంట సర్వే పకడ్బందీగా జరిగేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వాలంటీర్లు అజయ్, మహేష్, మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో ఐలమ్మ 41 వ వర్ధంతి నివాళులు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతి నిర్వహించారు.భూమి,భుక్తి,వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం ఆమె పోరాడిన స్ఫూర్తిని కొనియాడారు.ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రతీ మహిళ ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిశాంత్, వార్డు సభ్యులు,రజక సంఘ సభ్యులు,ఆయా యువజన సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం కావాలి

ఈగల్ ఫోర్స్ అడ్వైజర్ కొండవీటి శ్యామ్ ప్రసాద్ వెల్లడి



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కంకణబద్ధులై కదలాలని ఈగల్ ఫోర్స్ అడ్వైజర్ కొండవీటి శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. బాల్కొండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాంలో ఆయన మాట్లాడుతూ..కొందరు స్వలాభం కోసం భావి భారత పౌరులను వారి జీవితాలను గంజా విక్రయిస్తూ పిడదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న గుట్కా గంజాను నిర్మూలించడంలో మేధావులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బాల్కొండ ఎస్సై శైలేందర్ మాట్లాడుతూ.. డ్రగ్స్ సేవించడం అనారోగ్యానికి దారికిస్తుందని మాదకద్రవ్యాలు సేవించడం వలన ఆరోగ్యం కోల్పోవడమే కాకుండా చట్టరీత్యా నేరస్తులుగా సమాజంలో మిగిలిపోతారని ఆయన వివరించారు. సమ సమాజ స్థాపనలో యువత కీలకమని యువత పెడదారిన పడితే దేశభవిత దెబ్బతింటుందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు వారిని పరిశీలిస్తూ ఉండాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ చిన్నప్పటినుండే చిన్నారులకు సత్ప్రవర్తన అలవాటు చేస్తే బాగుంటుందని, స్నేహితుల వల్ల తప్పు తప్పుదారి పడుతున్నారని విద్యార్థులు కష్టపడి చదవడమే కాకుండా సమాజాన్ని గ్రహిస్తూ ముందుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడ్వైజర్స్ ఉట్నూరు సాగర్, అడ్వాల శ్రీనివాస్, మహేష్, అలిమ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు. విద్యార్థిని, విద్యార్థులు, తెలంగాణ మోడల్ స్కూల్, మదర్ తెరిసా హై స్కూల్ , కృష్ణవేణి హై స్కూల్, శాంభవి హై స్కూల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి

రజక సంఘం సభ్యులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకుల ఘన నివాళులు



**భద్రాద్రి కొత్తగూడెం పోరు తెలంగాణ (పినపాక నియోజకవర్గ ప్రతినిధి వల్లెపోగు రాము) అశ్వాపురం సెప్టెంబర్10:-** మండలం కేంద్రం రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 10, 2026న చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం సోదరులు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ రజక సమాజానికి మాత్రమే కాకుండా తెలంగాణ ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చిన ధైర్యవంతమైన మహిళా పోరాట యోధురాలు అని అన్నారు. ఆమె చూపిన ధైర్యం, ఆత్మవిశ్వాసం, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతామని తెలిపారు. రజక సమాజానికి ఐలమ్మ తెచ్చిన కీర్తి, గౌరవం తమకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. భూమి హక్కులు, పేదల హక్కులు, సామాజిక గౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. భవిష్యత్తులో బీసీలంతా ఐక్యంగా ఉండి ఇలాంటి కార్యక్రమాలను మరింత పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షులు విలాసాగరం కోటేశ్వరరావు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరచిపోదని అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆమె చూపిన ధైర్యసాహసాలు, పేదల హక్కుల కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ అసలు పేరు చిట్యాల ఐలమ్మ అని, ఆమె 1895లో జన్మించి, వివాహం అనంతరం పాలకుర్తిలో నివసించారని, భూమి హక్కుల కోసం అక్కడి నుంచే ధైర్యంగా పోరాటం సాగించారని తెలిపారు. ఆమె పోరాటం మహిళా సాధికారతకు, సామాజిక న్యాయానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలిచిందన్నారు. "ఐలమ్మ మన మధ్య లేకపోయినా, ఆమె ఇచ్చిన ధైర్యం, పోరాట స్ఫూర్తి మనలో ఎప్పటికీ జీవిస్తూనే ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు రజక సంఘ అధ్యక్షులు గోకినపల్లి పెద్ద సత్యనారాయణ,గోకనపల్లి సత్యనారాయణ,మంచినీళ్ల లక్ష్మయ్య,నిమ్మల సత్యం,గోకినపల్లి శివకృష్ణ, గోకినపల్లి రవి,గోకనపల్లి కృష్ణ గోకినపల్లి వెంకటేశ్వర్లు, గోకినపల్లి సంపత్,రేగళ్ల వెంకటేశ్వర్లు,గోకినపల్లి మల్లమ్మ మరియు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, గద్దల నాగేశ్వరావు, కార్మిక అధ్యక్షులు రాము, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లలో అధికారుల మెరుపు తనిఖీలు!

మణుగూరు, అశ్వాపురంలో రికార్డుల పరిశీలన..

నిబంధనలు ఉల్లంఘించిన కేంద్రాలకు నోటీసులు

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం నిబంధనల అమలుపై ఆరా

డీఎంహెచ్ఓ ఆదేశాలతో క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగిన ప్రత్యేక వైద్య బృందాలు

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు: ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. రాందాస్, డా. రాకేష్







**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గం ప్రతినిధి వల్లెపోగు రాము) అశ్వాపురం, సెప్టెంబర్ 10 :-** నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ వ్యాధి నిర్ధారణ,డయాగ్నొస్టిక్ కేంద్రాలపై వైద్య ఆరోగ్య శాఖ కొరడా ఝుళిపించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు గురువారం మణుగూరు, అశ్వాపురం మండల కేంద్రాల్లోని పలు ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించకుండా, లోపభూయిష్టంగా నిర్వహిస్తున్న పలు కేంద్రాలకు అక్కడికక్కడే నోటీసులు జారీ చేశారు. ?క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాందాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం రెండు మండలాల్లోని ప్రయోగశాలలను క్షుణ్ణంగా తనిఖీ చేసింది. కేంద్రాలకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం ప్రకారం అవసరమైన అనుమతులు, సక్రమమైన రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయా లేదా అన్న అంశాన్ని పరిశీలించారు. రోగుల నుంచి సేకరిస్తున్న నమూనాలు, నిర్వహిస్తున్న వివిధ రకాల రక్త, ఇతర వైద్య పరీక్షల రికార్డులు, రోజువారీ రిజిస్టర్లు, పారదర్శకత నిబంధనల అమలును బృందం ప్రత్యక్షంగా తనిఖీ చేసింది.?తనిఖీల సందర్భంగా పలు సెంటర్లలో గుర్తించిన సాంకేతిక, నిర్వహణ లోపాలను అధికారులు నిర్వాహకులకు స్పష్టంగా వివరించారు. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ, సరైన రికార్డులు నిర్వహించని డయాగ్నొస్టిక్ సెంటర్ల నిర్వాహకులకు నోటీసులు అందజేశారు. నిర్దేశిత గడువులోగా లోపాలను సరిదిద్దుకుని నిబంధనల ప్రకారం నడుచుకోవాలని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలకు సంబంధించిన సమగ్ర నివేదికను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారికి అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా కేంద్రాలు నడిపినా, రోగుల ఆరోగ్యంతో చెలగాటమాడినా చట్టపరంగా తీవ్ర చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# కెటిపిఎస్ 5, 6 దశలను సందర్శించిన శ్రీలంక సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విద్యుత్ కేంద్రం నిర్వహణ, సంప్రదాయాలపై జస్టిస్ తురై రాజా ప్రశంసలు



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 10(పోరు తెలంగాణ (ప్రతినిధి,జివిరత్నం) :** శ్రీలంక సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తురై రాజా గురువారం పాల్వంచలోని కేటీపీఎస్ 5, 6 దశల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. అధికారిక కార్యక్రమం నిమిత్తం ఢిల్లీకి వచ్చిన ఆయన, అనంతరం పాల్వంచలోని ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీపీఎస్ 5, 6 దశల్లోని బొగ్గు ప్లాంట్, బాయిలర్, టర్బైన్, యుసిబి, కూలింగ్ టవర్లతో పాటు వివిధ విభాగాలను జస్టిస్ తురై రాజా క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యుత్ కేంద్రం పనితీరు, వివిధ విభాగాల ప్రాముఖ్యత, విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను అధికారులు ఆయనకు వివరించారు. కేటీపీఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు జస్టిస్ తురై రాజాకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యుత్ కేంద్రంలోని నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు.

**కేంద్ర నిర్వహణపై ప్రశంసలు**

చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు పర్యవేక్షణలో కేటీపీఎస్ విద్యుత్ కేంద్రం కొనసాగుతున్న తీరును, ఇక్కడి నిర్వహణ విధానం, సంప్రదాయాలను జస్టిస్ తురై రాజా ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యుత్ కేంద్రంలోని క్రమశిక్షణ, నిర్వహణ తీరు తనను ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ/సీహెచ్పీ మధుబాబు, ఏడీఈలు సమీర్, బి.రాధాకృష్ణ, జేఏఓలు శ్రీనివాస్ రెడ్డి, వై.టి.ఎం.కె. రాజు (నానీ) తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ ప్రసాద్ కుమార్ కు క్షమాపణలు చెప్పాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణా నాయక్..



**మహేశ్వరం సెప్టెంబర్ 10, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** స్పీకర్ జి. ప్రసాద్ కుమార్ కు ఎమ్మెల్సీ తాతా మధు, నవీన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం కందుకూరు మండల కేంద్రంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పై అసభ్య పద జాలంతో దూషించినందుకు నిరసన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలను ఎమ్మెల్సీ సభ్యత్వం నుండి రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు దళిత వర్గాలు ఉన్న స్థానంలో ఉంటే ఓర్చుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. తాత మధు నవీన్ రెడ్డి లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాణా ప్రతాప్ రెడ్డి, ఐఎన్టీయూసీ కార్మిక శాఖ అధ్యక్షుడు గాదె కుమార్ సర్పంచులు సబితా యుగేందర్ రెడ్డి, సుమలత కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నాయకులు బాబు, అందుగుల సత్యనారాయణ, కత్తుల వెంకటేష్, యుగేందర్ గౌడ్, పుష్ప దర్శన్, సాయిలు, జగదీష్, ప్రభావతి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం: టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**కొత్తగూడెం సెప్టెంబర్10 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి :** కూరపాటి దాసు కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులులిఅర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట పటిమ తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక అన్యాయం, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నాటి నిరంకుశ పాలనకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహనీయురాలని అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవాన్ని మరింత బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని, ఆమె త్యాగాలను స్మరించుకుంటూ సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాగా సీతారాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కార్పొరేటర్లు, వివిధ సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయికి అలవాటు పడిన ముగ్గురి ని డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు




**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 10 :** భీమారం మండలానికి చెందిన గంజాయి వినియోగానికి అలవాటు పడిన ముగ్గురు వ్యక్తులు ఎండీ . హబీబ్ (భీమారం), కృష్ణ ప్రసాద్ (దాంపూర్), వినీత్ (దాంపూర్) లపై భీమారం పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం వారిని చెన్నూర్ న్యాయస్థానంలో హాజరుపరచగా, మేజిస్ట్రేట్ వారికి కౌన్సెలింగ్ మరియు పునరావాసం కల్పించే ఉద్దేశంతో మంచిర్యాలలోని ప్రభుత్వ డీ–అడిక్షన్ సెంటర్‌కు పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భీమారం ఎస్.ఐ. ఎ . రాజేందర్ తెలిపారు.

## పొలాల బడగ,వినాయక చవితి, పండగల సందర్భంగా కన్నెపల్లిలో వీధి దీపాల ఏర్పాటు



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 10: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. పొలాల బడగ పండగ సందర్భంగా రాత్రివేళల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి వాడకు వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామపంచాయతీ సిబ్బంది తెలిపారు.గ్రామంలోని ప్రధాన రహదారులు, వీధులు, రాకపోకలు ఎక్కువగా సాగే ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. పండగ సందర్భంగా వెలుగులు నింపడంతో పాటు ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి వాడకు వీధి దీపాలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 10, 2026:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- 2026లో నోటీసుల జారీ అనంతరం సంబంధిత ఓటర్ల నుండి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, ప్రత్యేక ఉపపాలనాధికారి చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ--2026లో హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ క్రమంలో మార్కింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల విచారణ వేగవంతం చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. జాబితాలో గల ఓటర్లు తమ వివరాలను సమర్పించేలా రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా చర్యలు తీసుకోవాలని, ఎస్.ఐ.ఆర్.2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి ఎంపీయూపీఎస్




## పాఠశాలలో ఉచిత మెడికల్ క్యాంపు

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 10: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో బుధవారం వసుంధర హాస్పిటల్, కౌటాల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు.వైద్య సిబ్బంది విద్యార్థుల బ్లడ్ గ్రూప్‌లను పరీక్షించి ఆరోగ్య పరిరక్షణపై సూచనలు అందించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి సహకరించి, వసుంధర హాస్పిటల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు ఉపయోగకరంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువ నాయకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## లింగాపూర్‌లో ఘనంగా పొలాల అమావాస్య పండుగ



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 10 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రంలో గ్రామస్తులు పొలాల అమావాస్య పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మాన్కరి రాథోడ్ కవిందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ నాయక్, రాథోడ్ కిరణ్ కారోబారి, సర్పంచ్ రాథోడ్ శివలాల్, జాదవ్ రాజశేఖర్, భజన మండలి సభ్యులు, కవి గాయకులు, పటేల్‌లు, గ్రామ పెద్దలను శాలువాలతో సన్మానించారు. అనంతరం హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం గ్రామస్తులు తమ ఎడ్లను రంగురంగులుగా అలంకరించి హనుమాన్ మందిరం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. గ్రామ పటేల్ మెస్రం గంగు చేతుల మీదుగా సంప్రదాయబద్ధంగా తోరణం తెంపే కార్యక్రమం నిర్వహించి, అనంతరం ఎడ్లను ఇళ్లకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.1960 నుంచి లింగాపూర్‌లో దళిత, బహుజన,

## మొరంపల్లి బంజర్‌లిలో మండల స్థాయి క్రీడా పోటీలకు ఘన ప్రారంభం



**బూర్గంపాడు సెప్టెంబర్ 10 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** మండలంలోనిమొరంపల్లి బంజర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎంపీడీఓ జమాలారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ, వారి ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సింహరాజు మొరంపల్లి బంజర్ సర్పంచ్ బొర్రా సుభద్ర ఉపసర్పంచ్ పొక్కుల రవి జిపికార్యదర్శి భవాని ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ ఉపాధ్యాయులు, , గ్రామ పెద్దలు కైపు రామచంద్రరెడ్డి, గాదె నర్సిరెడ్డి లి తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు...

## ఘనంగా సుభాన్ పూర్ సర్పంచ్ మల్లేష్ జన్మదిన వేడుకలు




**మహేశ్వరం, సెప్టెంబర్ 10, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** సుభాన్ పూర్ గ్రామ సర్పంచ్ మాదరమోని మల్లేష్ జన్మదిన వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆయన అభిమానులు కేక్ కట్ చేసి శాలువాతో ఆయన ను ఘనంగా సత్కరించారు. పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఓదెలలో చాకలి ఐలమ్మ వర్ధంతి



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 10 గురువారం ఓదెల మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీర వనిత, విరానారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా వర్ధంతి వేడుకనలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచి మాట్లాడుతూ తెలంగాణలో రజాకార్ల తో కొట్లాడి ఉరికించి తరిమిన వీర వనిత చాకలి ఐలమ్మని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకట లక్ష్మాన్, వార్డు సభ్యులు అప్పని తిరుపతి, గోపతి ప్రవీణ్ కాంగ్రెస్ నాయకులు చింతం కుమారస్వామి పెరక సంఘం అధ్యక్షులు కానిగంటి ఎర్ర శంకరయ్య మెరుగు సారంగం ,నాగపూరి రవి, రామంచ అనిల్ చెరుకు శెంకర్ చెరుకు శ్రీనివాస్ వంగరి చందు తీర్తల కుమార్ రామినినే రాజేంద్రప్రసాద్ రజక సంఘం అధ్యక్షులు పైడిపల్లి రమేష్ ఉప అధ్యక్షులు శతల్ల విష్ణు సంఘం పెద్దలు మెడిచాల్మేలా చెంద్రయ్య రామడుగు వెంకటేష్ మడికొండ వీరయ్య శతల్ల రామస్వామి శతల్ల శ్రీనివాస్ శతల్ల రవి శతల్ల సమ్మయ్య రామడుగు మల్లయ్య శతల్ల కుమార్ మడికొండ రాకేష్ రామడుగు శ్రీనివాస్ శతల్ల వెంకటేష్ ఎలాబోతరం శ్రవణ్ మడికొండ వెంకటేష్ రామడుగు బుచ్చయ్య , చెంద్రయ్య తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్




**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల సెప్టెంబర్ 10 గురువారం తెల్లవారుజామున ఓదెల మండలం పోత్కపల్లి పోలీసులు మడక గ్రామానికి చెందిన ఉద్యమకారుడు,బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ను ఉదయం 5 గంటలకు అక్రమ అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో 2 లక్షల ఉద్యోగాలు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. బిఆర్ఎస్వి,యూత్ ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపడంతో అక్రమంగా ఉదయం అరెస్టు చేసారు. ఈ సందర్భంగా మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఏదైతే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పడం జరిగింది. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు అదేవిధంగా విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తానని ఇవ్వకపోవడం,నిరుపేద విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్మెంట్ 12వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బొంగోని వెంకటేష్ గౌడ్,గడ్డం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య ఘన నివాళులు



**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గప్రతినిధి వల్లెపోగురాము) అశ్వాపురం సెప్టెంబర్ 10:-** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలోని సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన తెగువ, ధైర్యసాహసాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

## స్వర్ణ గంటి కమలమ్మకు నివాళులర్పించిన కేఎల్ఆర్



**మహేశ్వరం, సెప్టెంబర్ 10, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్ణ గంటి సుభాష్ మాతృమూర్తి కమలమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మహేశ్వరంలోని స్వర్ణ గంటి సుభాష్ నివాసానికి చేరుకొని కమలమ్మ భౌతిక కాయానికి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి నాయకులు కోన యాదయ్య ఉప్పుగడ్డ తండా సర్పంచ్ నేనావత్ రాజు నాయక్, వత్తుల రఘుపతి, నందిగామ నరసింహ, ఆవుల యాదయ్య, లాజర్, కప్పల రాజు, ఆకాష్, మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయ సాధనే లక్ష్యం కావాలి

దొరల గుండెల్లో నిద్రపోయిన వీరనారి స్ఫూర్తిని కొనసాగిద్దాం

ఈదునూరి యాకయ్య





**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 10 :** వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం నెక్కొండ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ సెంటర్‌లో ఉన్న ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూమి, భుక్తి, విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన ధీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. ఆమె చేసిన త్యాగం, చూపిన తెగువ నేటి తరానికి ఆదర్శమని, ఆ పోరాట స్ఫూర్తిని యువతకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల నాయకుడు రామారపు భద్రయ్య, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు తోట సాంబయ్య, వార్డు సభ్యురాలు కందిక ఉమా వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో అభివృద్ధికి శ్రీకారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ హరిప్రసాద్



**పోరు తెలంగాణ నెక్కొండ, సెప్టెంబర్ 10 :** నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పనులు ప్రారంభ మయ్యాయి. గ్రామ పంచాయతీ నిధులతో 10వ వార్డులో శ్రీరామోజు రాము ఇంటి నుండి ఎండి మదార్ ఇంటి వరకు, 7వ వార్డులో కొంకాల కుమార్ ఇంటి నుండి దొమ్మటి సతీష్ ఇంటి వరకు రోడ్ల నిర్మాణం చేపట్టారు. మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు లావుడియా తిరుమల్, ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్ లతో కలిసి సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గల్లీలో సీసీ రోడ్డు వేస్తామని, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నెక్కొండను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భీమారం మండలంలో డీపీవో పర్యటన



**పోరు తెలంగాణ,మంచిర్యాల,సెప్టెంబర్ 10 :** భీమారం మండలంలో డీపీవో( డిఆర్డిఓ) కిషన్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి గ్రామంలో చేయూత పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. నర్సింగాపూర్ గ్రామపంచాయతీలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ,వివో,గ్రామపంచాయతీ భవనాలను తనిఖీ చేశారు.అనంతరం భీమారం గ్రామపంచాయతీలో జలసిరి పనులు, బోర్వెల్ రీచార్జ్ నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీణ, ఎంపీవో సతీష్ రెడ్డి, ఏపీవో జీనత్, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్ద నిల్వల పంపిణీని సకాలంలో పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 10, 2026 :** జిల్లాలోని అన్ని ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్ద నిలువల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, ఎ.సి.ఎస్.ఓ. తో కలిసి ఇన్‌చార్జ్‌లు, డి.ఈ.ఓ.లు, స్టేజ్--1, స్టేజ్--2 గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్ద ఉన్న నిల్వల పంపిణీ ప్రక్రియను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత ఇన్‌చార్జ్‌లను ఆదేశించారు. స్టాక్ తరలింపులో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. స్టేజ్--1, స్టేజ్--2 గుత్తేదారులు అవసరానికి అనుగుణంగా తగినన్ని వాహనాలను ముందస్తుగా ఏర్పాటు చేసుకుని, అందుబాటులో ఉన్న నిల్వలను సకాలంలో తరలించాలని ఆదేశించారు. నిల్వల తరలింపు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి పొలాల పండుగలో పాల్గొన్న అజ్మీర శ్యామ్ నాయక్



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 10: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పొలాల పండుగ సందర్భంగా ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీర శ్యామ్ నాయక్ రైతులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయమే రైతు కుటుంబాలకు ప్రధాన ఆధారమని, రైతుల కష్టం, శ్రమకు సమాజం గౌరవం ఇవ్వాలని శ్యామ్ నాయక్ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. రైతులతో కలిసి సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొని, వారి జీవితాల్లో సంతోషం, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మంగ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, కౌన్సిలర్లు కార్తీక్, గోవింద్, హనుమాన్లు, స్వరూప రాణి, సాయి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ తరీక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైరాగడ్ మారుతి పటేల్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడు, ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాపర్తి మురళి, టౌన్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, సీనియర్ నాయకులు విజయ్, నిజం, అతిక్ తదితర రైతులు పాల్గొన్నారు.

## ఖమ్మం గడ్డపై జనసేన శంఖారావం

కల్లూరు లో పోస్టర్ ఆవిష్కరించిన జిల్లేళ్ళ మహేష్.



**పోరు తెలంగాణ సత్తుపల్లి కల్లూరు :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 13న ఖమ్మంలో నిర్వహించనున్న 'జనసేన తెలంగాణ శంఖారావం' సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ జిల్లా నాయకులు జిల్లేళ్ళ మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన పోస్టర్‌ను కల్లూరు పట్టణంలో ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లేళ్ళ మహేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో జనసేన పార్టీ ప్రజలకు అండగా నిలిచే శక్తిగా భవిష్యత్‌లో మరింత బలోపేతం అవుతుందని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో జనసేన రాష్ట్ర నాయకులు గడల శ్రీనివాసరావు నాయకత్వంలో పార్టీ బలోపేతమవుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేన భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసేలా ఈనెల 13న ఖమ్మంలో జరగనున్న 'తెలంగాణ శంఖారావం' సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఖమ్మం తరలివచ్చి సభను విజయవంతం చేయాలని జిల్లేళ్ళ మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాళ్లూరి నర్సింంహారావు, బుర్రి లక్ష్మణ్ రావు, తుమ్మ సాయి కిరణ్ , ఫణి క్రిష్ణ, బొడ్డు గణేష్, ఇక్బాల్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావంతో అప్రమత్తం ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లండి: వ్యవసాయ అధికారి నాగరాజు

సూరిపల్లిలో ఆత్మ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు






**పోరు తెలంగాణ నెక్కొండ, సెప్టెంబర్ 10 :** నెక్కొండ మండలంలోని సూరిపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గడ్డం రజిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మాదాటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ జి. రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఏ. నాగరాజు మాట్లాడుతూ.. ప్రస్తుత వానాకాలంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని, రైతులు బోరుబావులపై ఆధారపడకుండా తక్కువ నీటితో పండే మినుములు, ఆముదం, జొన్న, పొద్దుతిరుగుడు, వేరుశనగ, బంతి వంటి పంటలు సాగు చేసి లాభాలు పొందాలని సూచించారు. వాటి యాజమాన్య పద్ధతులు, మార్కెట్ లో ఉన్న డిమాండ్ ను వివరించారు. మండల ఉద్యాన అధికారి తరుణ్ మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు విధానం, బిందు సేద్యం ప్రాధాన్యత, పొలాల్లో నీటి కుంటల ఏర్పాటుకు, పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవో ఎస్. అఖిల్, రైతులు గడ్డం సురేష్, బొల్లా రమేష్, దొమ్మాటి నరేందర్, అశోక్, పిట్టల రామస్వామి, మేకల రాములు తదితరులు పాల్గొన్నారు.

# విధులకు దీర్ఘకాలంగా గైర్హాజరైన ఉద్యోగిపై చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పోరు తెలంగాణ,పెద్దపల్లి, సెప్టెంబర్ 10 :** కమాన్‌పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె.చిరంజీవి 01.02.2025 నుండి ఎటువంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో, ఆయనపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత ఉద్యోగి దీర్ఘకాలంగా విధులకు గైర్హాజరవుతున్న విషయాన్ని కమాన్‌పూర్ మండల తహసీల్దార్ 25.04.2026న నివేదించారని తెలిపారు. అనధికారిక గైర్హాజరుపై వివరణ కోరుతూ జారీ చేసిన మెమోలను స్వీకరించేందుకు కె.చిరంజీవి నిరాకరించడంతో పాటు, ఫోన్ ద్వారా సంప్రదించేందుకు చేసిన ప్రయత్నాలకు కూడా స్పందించలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఉద్యోగిపై తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ నివేదించినట్లు తెలిపారు.తదనంతరం 02.05.2026న జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా కె. చిరంజీవిని సర్వీసు నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్, 1991లోని సంబంధిత నిబంధనల ప్రకారం కె. చిరంజీవిపై సర్వీసు నుండి తొలగింపు (Removal from Service) శిక్ష విధించేందుకు ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ప్రతిపాదిత శిక్షను ఎందుకు విధించకూడదో, అందుకు గల సరైన, సముచితమైన కారణాలతో కూడిన లిఖితపూర్వక వివరణను షోకాజ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 15 రోజుల్లోగా సమర్పించాలని సంబంధిత ఉద్యోగిని కోరినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నిర్ణీత గడువులోగా ఎటువంటి వివరణ సమర్పించని పక్షంలో, సంబంధిత ఉద్యోగికి సమర్పించేందుకు ఎటువంటి వివరణ లేదని భావించి, రికార్డులో అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని నిబంధనల ప్రకారం ప్రతిపాదిత శిక్షను విధించేందుకు తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు.

# సెప్టెంబర్ 16న చలో పెంచికల్ పేట్ ఉద్యమకారుల వేదిక.సమావేశం

ఉద్యమకారుల వేదిక

రిజిస్ట్రేషన్ నంబర్ 74/2026....

33జిల్లాఉద్యమ కారులు తరలిరావాలని పిలుపు....

తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు

నరాల సత్యనారాయణ.....

రాష్ట్ర కమిటీ లహన్ రాజ్ పుల్గం

నారాయణ,నగేష్,కుమ్మరి లింగయ్య.....






**పోరు తెలంగాణ సెప్టెంబర్ 10: కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొముురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం కేంద్రంలో ని అంబేద్కర్ భవన్ లో నిజమైన ఉద్యమకారుల 33జిల్లాల విస్తృత అత్యవసర ఆత్మీయ సమ్మేళనసమావేశము,టి వి యు రాష్ట్ర నాయకులు డాక్టర్ లహన్ రాజ్ ఆధ్వర్యంలో 1000మంది నిజమైన ఉద్యమకారుల సమావేశం ఏర్పటు చేస్తూ ముఖ్య అతిటిగా రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ను ఆహ్వానిస్తున్న సందర్భంగా 33జిల్లా ల ఉద్యమకారుల తమ తమ ఎఫ్ ఐ ఆర్, కాపీలు, బైండో వర్, కటింగ్ లు, ఆధార్ కార్డు, వెంట తీసుకోవాలని కోరుచున్నాము, అదే విదంగా ఎలాంటి పత్రాలు లేకున్నా ఇబ్బందుల్లో పడకుండా ప్రభుత్వ కమిటీ కి వివరించి సంక్షేమ ఫలాలు ఉద్యమ కారులకు వచ్చే ఇదంగా నిర్ణయం ఉంటుంటడని తెలీ పారు. అందరు ఉద్యాకారులు ఆహ్వానీతులే, 2026సెప్టెంబర్ 16న పెంచికల్ పేట్ మండలం అంబేద్కర్ భవనంలో సమావేశానికి వచ్చి కార్యక్రమం విజయ వంతం చేయాలని టి వి యు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ, రాష్ట్ర కమిటీ నాయకులడాంగ్రె డాక్టర్ లహన్ రాజ్, పుల్గం నా రాయణ, లింగయ్య, నాగేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1000మంది ఉద్యమకారులలు భోజనవసతి డాక్టర్ లహన్ రాజ్ సదుపాయాలు కల్పిస్తున్నారు,

**అందరుఆహ్వానితులే**

ఉద్యమకారులుసంక్షేమ ఫలాలు అందిస్తామని లేనిపోనీ హామీలు ఇస్తూ డబ్బులు ఎవరైనా అడిగితె నయా పైసలు ఇవ్వందని, ఒక్కరికి కూడా మాయమాటలు చెప్పి మోసం చేసే వారుంటారు జాగ్రత్త. ఈ సదావకాశం సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఉద్యమకారునికి సంక్షేమ ఫలాలు అందించే వరకు శాయశక్తులు కృషి చేస్తానని, ప్రభుత్వ గుర్తింపు కమిటీ అందుబాటులో ఎల్లా వేళల,టి యు వి, రిజిస్ట్రేషన్ నంబర్ 74/2026.ఉద్యమకారులకు సహకరిస్తుందని ఉద్యమకారులు బెంగ పెట్టుకోవద్దని,, ఉద్యమకారుల రిజిస్ట్రేషన్నంబర్ లేనివారి మాయమాటలలో పడకండని పేర్కొన్నారు...

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం







జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**పోరు తెలంగాణ, మంచిర్యాల,సెప్టెంబర్ 10, 2026 :** సామాజిక అన్యాయాలు, దోపిడీ, అణచివేతను ఎదురించి చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, వెనుకబడిన తరగతుల శాఖ అధికారి నీరటి రాజేశ్వరి,కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పట్టుదల నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. వెట్టి చాకిరీ, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి మహిళా చైతన్యానికి, సామాజిక న్యాయానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమానత్వం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణేశ విగ్రహాలను పంపిణీ చేసి మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా జలవనరుల కాలుష్యాన్ని నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. రసాయనిక రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ రైతు వేదికలో మండల అధికారుల సమావేశం





ఇందిరమ్మ ఇళ్లలో అర్హత పరిశీలించాలి..

గ్రామాల్లో అభివృద్ధి పనులపై సమీక్ష

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి పాల్వంచ, సెప్టెంబర్ 10 (పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల రైతు వేదికలో గురువారం మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండలంలోని 12 గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కే. శ్రీనివాస్, ఎంఆర్ఓ జనార్దన్‌రెడ్డి, ఎంపీవో సురేందర్‌రెడ్డితో పాటు మిషన్ భగీరథ, విద్యుత్, పశుసంవర్ధక శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై చర్చించారు. సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ మిషన్ భగీరథ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి గ్రామాల్లో జరుగుతున్న పనులపై అధికారులతో చర్చించారు. అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఫరీద్‌పేట్ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు అనర్హులను అర్హులుగా గుర్తిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయని, ఏడు ఎకరాల భూమి ఉన్న వ్యక్తికి సైతం ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని ఆయన ఆరోపించారు. అర్హతలపై సమగ్ర విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని కోరారు. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేయాల్సిన ఆహార వస్తువులను మార్కెట్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, దీనిపై అధికారులు పర్యవేక్షణ పెంచాలని సమావేశంలో ప్రస్తావించారు.

**పంచాయతీ అనుమతులపై ప్రశ్నలు**

ఫరీద్ పేట్ గ్రామంలో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఇల్లు నిర్మించారని, నిర్మాణం పూర్తయిన తర్వాత ఎలాంటి చర్యలు తీసుకుంటారని ఎంపీవో సురేందర్‌రెడ్డిని ప్రశ్నించారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి పనులు పూర్తయిన తర్వాత, నిబంధనల ప్రకారం ఎస్టిమేషన్, కొలతలు పూర్తిచేసి ఎంబీ రికార్డులు నమోదు చేయాలని సర్పంచులు కోరారు. ఎపాల్వంచ మండల కార్యాలయంలో బాత్రూం సౌకర్యం లేక ప్రజలు, అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జీడిపల్లి నరసింహారెడ్డి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కేంద్ర నిధులు లేదా ఇతర అందుబాటులో ఉన్న నిధులతో మండల కార్యాలయంలో బాత్రూం నిర్మించాలని ఉపాధి హామీ అధికారులను కోరారు. 2021లో కొన్ని గ్రామపంచాయతీల నుంచి రూ.20 వేల చొప్పున మండల కార్యాలయానికి డొనేషన్‌గా జమ చేసినట్లు పేర్కొంటూ, ఆ నిధుల వినియోగంపై జీడిపల్లి నరసింహారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాగరాజు ఎంపీవోను వివరణ కోరారు. విద్యుత్ సమస్యలపై చర్చ గ్రామాల్లో విద్యుత్ సరఫరా, ఎల్‌సీ (లైన్ క్లియరెన్స్) తీసుకునే సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమావేశంలో ప్రస్తావించారు. ఎల్‌సీ తీసుకునే సమయం, ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలని, గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పాల్వంచ సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టే ముందు సర్పంచులకు సమాచారం ఇవ్వాలని, సర్పంచుల దృష్టికి తీసుకురాకుండా పంచాయతీ కార్యదర్శులు గ్రామానికి సంబంధించిన పనులు చేపట్టకూడదని సూచించారు.



**పశువులకు ఉచిత కృత్రిమ గర్భధారణ**

పశుసంవర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ పశువుల యజమానులు తమ పశువులను డిజిటలైజేషన్ విధానంలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. యజమాని ఆధార్ కార్డు ఆధారంగా పశువుల వివరాలను నమోదు చేస్తామని చెప్పారు. పశువులకు షెడ్లు లేని రైతులకు ఉపాధి హామీ పథకం కింద నిధులు పొందే అవకాశం ఉందని తెలిపారు. గతంలో పశువులకు కృత్రిమ గర్భధారణ కోసం రూ.40 వరకు వసూలు చేసేవారని, ప్రస్తుతం ఈ సేవను ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. రైతులకు ఈ విషయాన్ని విస్తృతంగా తెలియజేస్తున్నామని తెలిపారు. పశువులకు అవసరమైన వ్యాక్సినేషన్‌తో పాటు ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వెటర్నరీ సిబ్బంది ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లోనే ఫీల్డ్‌లో పర్యటిస్తూ పశువులకు అవసరమైన వ్యాక్సినేషన్, నట్టల మందు పంపిణీ, కృత్రిమ గర్భధారణ, పశువుల ఆరోగ్య పరిస్థితుల పరిశీలన వంటి సేవలు అందిస్తున్నారని వివరించారు. సమావేశంలో పాల్వంచ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాగరాజు, ఫరీద్‌పేట్ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, పాల్వంచ సర్పంచ్ శేఖర్, ఇతర గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శాసనసభ పక్ష సమావేశంలో పాల్గొన్న మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**పోరు తెలంగాణ//హైదరాబాద్ :** అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాల్గొన్న మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## అశ్వాపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం

**పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గం ప్రతినిధి వల్లెపోగు రాము)అశ్వాపురం సెప్టెంబర్ 10:-** అశ్వాపురం ప్రెస్ క్లబ్ కోశాధికారి, కానుక దినపత్రిక విలేఖరి,డాక్టర్ సాధు అర్జున్ జన్మదిన వేడుకలను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు రాజేందర్ వెలమ మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్‌లో డాక్టర్ సాధు అర్జున్ సభ్యులతో స్నేహభావంతో ఉంటూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతున్నారని అన్నారు.అధ్యక్షులు, సభ్యులతో సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు.కోశాధికారిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ క్లబ్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని కొనియాడారు.అనంతరం ఆయన వైద్య వృత్తిలో సుమారు 40 సంవత్సరాలుగా అశ్వాపురం మండల ప్రజలకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా నిరుపేదలకు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి వైద్య సేవలు అందిస్తూ ప్రజల అభిమానం పొందారని తెలిపారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ములకలపల్లి గోపీనాథ్ మాట్లాడుతూ డాక్టర్ సాధు అర్జున్ తనతో పాటు క్లబ్‌లోని ప్రతి సభ్యుడితో ఆత్మీయంగా మెలుగుతూ, క్లబ్ కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు.వైద్య సేవలతో పాటు ప్రెస్ క్లబ్ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తూ, భవిష్యత్తులోనూ మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రాజేందర్ వెలమ ఆధ్వర్యంలో డాక్టర్ సాధు అర్జున్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కదారి నగేష్, సభ్యులు కోటేశ్వరరావు, నరేష్, లెనిన్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం

రాజీయే రాజమార్గం మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి....

జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 10: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ఈ నెల 12వ తేదీ శనివారం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ కోరారు. రాజీ పడదగిన వివిధ రకాల కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు,ఆస్తి విభజన వివాదాలు, కుటుంబ మరియు వైవాహిక జీవితానికి సంబంధించిన సమస్యలు,బ్యాంకు రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం కేసులు,చెక్ బౌన్స్ కేసులు తదితర అంశాల్లో ఇరువర్గాలు పరస్పర రాజీ ద్వారా తమ వివాదాలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. చిన్న చిన్న వివాదాలను పెద్ద కక్షలుగా మార్చుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం,ధనం వృథా చేసుకోవద్దని సూచించారు. రాజీయే రాజమార్గం అనే భావనతో న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని తమ వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందాలని కోరారు. జిల్లాలోని పోలీసు అధికారులు,కోర్టు విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి,సంబంధిత ఇరువర్గాల వారితో కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారని తెలిపారు.తమ కేసుల్లో రాజీ ద్వారా పరిష్కారం కోరుకునే వారు సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్నేహపూర్వక వాతావరణంలో వివాదాలను ముగించుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలి ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్







**కొత్తగూడెం సెప్టెంబర్ 10 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నందు గురువారం నాడు టెక్ టీమ్ ఆపరేటర్స్, సైబర్ వారియర్స్ కు వివిధ పోలీసింగ్ వెబ్ అప్లికేషన్ల పై ప్రత్యేక శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ హాజరై శిక్షణను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీసీటీఎన్ఎస్ 2.0, క్రై-మాక్, ఐసీజేఎస్, టీఎస్-కాప్స్, డయల్-100, ఎఫ్ఆర్ఎస్, ఎంటర్‌ప్రైజ్ చెక్, ఈ-సాక్ష్య, సైక్యాప్స్, డోపామ్స్, ఎన్‌సీఆర్‌పీ, ఐరాడ్, సమన్వయ పోర్టల్, సీఈఐఆర్, దర్పణ్, సహయోగ్, వాత్సల్య, జిఆర్ఎం, ఎంఆర్ఎఫ్, నాట్ గ్రిడ్, గాండీవ తదితర వెబ్ అప్లికేషన్ల పై సిబ్బందికి శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ కేసుల దర్యాప్తు, నేరస్థుల గుర్తింపు, సైబర్ నేరాల నియంత్రణ, డిజిటల్ సాక్ష్యాల సేకరణలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని టెక్ టీమ్ ఆపరేటర్లు, సైబర్ వారియర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ సీఐ రాము, సైబర్ సెల్ సీఐ జితేందర్, సిఐలు రమాకాంత్, లక్ష్మి, పోలీసు అధికారులు, టెక్ టీం ఆపరేటర్స్, సైబర్ వారియర్స్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల కోసం ప్రభుత్వంపై పోరాటం చేయాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన

మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరా నాయక్



**మహేశ్వరం, సెప్టెంబర్ 10, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో పోరాటం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం నాడు కేటీఆర్ తుక్కుగూడ ఫ్యాబ్ సిటీకి వచ్చిన సందర్భంగా మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరా నాయక్ కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల కోసం ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రజలకు తెలియజేస్తూ రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పార్టీ నాయకులు అండగా ఉంటూ ఆ సమస్య పరిష్కారం కోసం పోరాటం చేయాలని కేటీఆర్ కోరారు.

## రైతు ఇంటి పై పొలం దున్నే ఎద్దు నాగలి చిత్రం అద్దం పడుతున్న



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల మండలం శానగొండ గ్రామానికి చెందిన రైతు తిరుపతి చిన్ననాటి నుంచే వ్యవసాయాన్ని ఇష్టంగా చేసుకుంటూ జీవిస్తున్నారు. దేశానికి వెన్నుముక లాంటివాడు రైతు సంప్రదాయ వ్యవసాయంపై, ముఖ్యంగా ఎడ్లపై ఆయనకు ఉన్న మమకారాన్ని వినూత్నంగా చాటుకున్నారు. తన ఇంటి గోడలపై పొలంలో ఎడ్లతో దున్నుతున్న రైతు చిత్రాన్ని కళారూపంగా వేయించారు. రైతు, ఎడ్లు, పంట పొలం, పచ్చని మొక్కలు, పక్షులు, సూర్యుడితో కూడిన ఈ చిత్రం గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తోంది. ఆధునిక వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరుగుతున్నప్పటికీ, పాతకాలం నాటి ఎడ్లతో దున్నే వ్యవసాయ పద్ధతిపై తనకున్న అభిమానాన్ని తిరుపతి ఈ చిత్రంతో చాటుకున్నారు. ఇంటి గోడలపై సంప్రదాయ కళలను ప్రతిబింబించేలా వేసిన చిత్రాలు స్థానికులు, గ్రామానికి వచ్చే చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వ్యవసాయం కేవలం వృత్తి మాత్రమే కాదని, రైతు జీవన విధానంలో అది విడదీయరాని భాగమని ఈ గోడచిత్రాలు చాటుతున్నాయి.

## మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవు!

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన బూర్గంపాడు పోలీసులు




**బూర్గంపాడు సెప్టెంబర్ 10 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** డ్రంక్ అండ్ డ్రైవ్‌ను అరికట్టడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా బూర్గంపాడు ఎస్ఐ మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై పలు కీలక సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. వాహనానికి సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్ తదితర అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలి. వాహనం నడిపే ప్రతి ఒక్కరి వద్ద చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ద్విచక్ర వాహనాలను అతివేగంగా నడపకుండా నిర్ణీత వేగంతో ప్రయాణించాలి. ఎప్రతి వాహనానికి ముందు, వెనుక నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలి. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. మీ భద్రతే మీ కుటుంబానికి భరోసా... ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించండి అని ఎస్ఐ మేడా ప్రసాద్ వాహనదారులకు సూచించారు.

## ఆసిఫాబాద్, రెబ్బెన మండలాల్లో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మత్ పర్యటన





**పోరు తెలంగాణ సెప్టెంబర్ 10: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యువరాజ్ మర్మత్ గురువారం ఆసిఫాబాద్ మండలం బుర్గుడ, రెబ్బెన మండలం తల్లాలపల్లి గ్రామాల్లోని పూర్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో చేపడుతున్న సుందరీకరణ, పెయింటింగ్ పనులను తనిఖీ చేసి, నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నారులతో ముచ్చటించి వారి చదువు, పాఠశాల సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. మౌలిక వసతుల కల్పన, ప్రాథమిక విద్య బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 10: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బి.సి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల భూమి హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయం, నేటి తరానికి స్ఫూర్తిదాయకం అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ డాక్టర్ అనిల్ మర్మాట్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మంగలత, బి.సి సంక్షేమ శాఖ అధికారి నదీం మాజీద్, బి.సి సంఘం నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**పోరు తెలంగాణ, సెప్టెంబర్ 10 :** తెలంగాణ రాష్ట్ర యూవత వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సతీష్ అధ్యక్షతన మల్కం చెరువు సమీపంలో వినాయక మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా హైడ్రా కమిషనర్ ఏ.వి,రంగనాథ్ మల్కం చెరువు వకర్ కమిటీ జనరల్ సెక్రటరీ మల్లికార్జున తెలంగాణ షిప్స్ అండ్ గోట్ సొసైటీ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ నిత్యారెడ్డి చేతుల పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం గురువారం మల్కం చెరువు పార్క్ వద్ద నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ మాట్లాడుతూ ప్రకృతి వనరులను పర్యావరణ పరిరక్షణ కోసం గురువారం మల్కం చెరువు దగ్గర 500 ల ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది యువత చెరువులని నాలాలని రక్షించాలని ముందుకు వచ్చి ప్రభుత్వానికి సహకరించాలని చెరువులు కబ్జా చేసిన వారిని ఎవరైనా వదిలి పెట్టేది లేదని ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదని రాష్ట్ర భవిష్యత్తు నేటి యువత పైన ఉందని మట్టి వినాయకులనే ప్రతి ఒక్కరు తీసుకునేలా యువత సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంకే రాజేష్ ప్రమోద్ కుమార్ రాజేశం భాస్కర్ గౌడ్ రాజశేఖర్ ముల్కం చెరువు కమిటీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు

## యూనిక్ పోల్ నంబరింగ్‌తో విద్యుత్ అంతరాయాలపై వేగవంతమైన స్పందన



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 10: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సర్కిల్ పరిధిలో 33 కేవీ, 11 కేవీ విద్యుత్ స్తంభాలకు యూనిక్ పోల్ నంబర్లు కేటాయించి పెయింటింగ్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. అసెట్ మ్యాపింగ్ ట్రాకింగ్‌లో భాగంగా చేపట్టిన ఈ పనిలో 33 కేవీ పోల్ నంబరింగ్ 90 శాతం, 11 కేవీ పోల్ నంబరింగ్ 50 శాతం పూర్తయింది. విద్యుత్ లైన్లలో అంతరాయం ఏర్పడినప్పుడు యూనిక్ పోల్ నంబర్ ఆధారంగా సంబంధిత స్తంభం లొకేషన్‌ను మ్యాపింగ్ ద్వారా వెంటనే గుర్తించి, సిబ్బందిని పంపించి సమస్యను వేగంగా పరిష్కరించే వీలు ఏర్పడుతుంది. దీనివల్ల విద్యుత్ అంతరాయాల వ్యవధి గణనీయంగా తగ్గి వినియోగదారులకు వేగవంతమైన సేవలు అందుతాయని సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడె వివరించారు. యూనిక్ పోల్ నంబర్ల ఆధారంగా విద్యుత్ లైన్లను సిబ్బందికి క్రమబద్ధంగా కేటాయించి, దశలవారీగా నిర్వహణ పనులు చేపట్టి, పనుల వివరాలను సులభంగా నమోదు చేసి పర్యవేక్షించే అవకాశం ఏర్పడుతుంది. విద్యుత్ లైన్ల నిర్వహణలో పారదర్శకత, వేగం, సమర్థత పెంచడంతో పాటు అంతరాయాలను తగ్గించడంలో ఈ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది.

## ఐఆర్‌సీటీసీ మనీలాండరింగ్ కేసు కీలక మలుపు..

## లాలూ కుటుంబానికి కోర్టులో బిగ్ షాక్..!



ఐఆర్‌సీటీసీ హోటల్ టెండర్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆర్జేడీ అధినేత, బీహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో గురువారం (సెప్టెంబర్ 10, 2026) ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వి యాదవ్, భార్య రబ్రీ దేవితో పాటు మొత్తం తొమ్మిది మంది నిందితులపై అభియోగాలు నమోదు చేసింది. ఐఆర్‌సీటీసీ హోటల్ టెండర్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆర్జేడీ అధినేత, బీహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో గురువారం (సెప్టెంబర్ 10, 2026) ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వి యాదవ్, భార్య రబ్రీ దేవితో పాటు మొత్తం తొమ్మిది మంది నిందితులపై అభియోగాలు నమోదు చేసింది. ఈ కేసులో సరళా గుప్తా, లారా ప్రాజెక్ట్స్, సుజాత హోటల్స్ తదితరులు కూడా నిందితులుగా ఉన్నారు. ఐఆర్‌సీటీసీకి చెందిన హోటళ్ల టెండర్లలో అవకతవకలు, వాటి ద్వారా అక్రమంగా లబ్ధి పొందినట్లు వచ్చిన ఆరోపణల ఆధారంగా మనీలాండరింగ్ కేసు నమోదైంది. విచారణ సందర్భంగా లారా ప్రాజెక్ట్స్ సంస్థ పొందిన ప్రయోజనాలు, ఈ వ్యవహారంలో లాలూ ప్రసాద్ యాదవ్ పాత్రపై అనుమానాలకు దారితీస్తోందని కోర్టు పేర్కొన్నట్లు సమాచారం. అలాగే లాలూపై జరిగిన దర్యాప్తు రాజకీయ ప్రేరేపితమైనదిగా కనిపించడం లేదని కోర్టు అభిప్రాయపడింది. అయితే ఈ కేసులో మరో ఏడుగురు నిందితులను కోర్టు నిర్దోషులుగా విడుదల చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 3వ తేదీకి వాయిదా వేసింది. తాజా పరిణామంతో ఈ కేసు మరోసారి రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## విద్యార్థులకు గుడ్‌న్యూస్ తెలుగు

## రాష్ట్రాల్లో వరుసగా 3 రోజుల సెలవులు!



ఈ సుదీర్ఘ వారాంతం ప్రజా రవాణాకు డిమాండ్ పెరగడానికి కూడా దారితీయవచ్చు. ప్రజలు తమ స్వస్థలాలకు ప్రయాణిస్తున్నందున ఆర్టీసీ బస్సులు, రైళ్లలో ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉంది. అవసరమైన చోట రవాణా అధికారులు అదనపు సర్వీసులను నడుపుతారని సాధారణ వారాంతపు సెలవులతో పాటు వినాయక చవితి పండుగ కూడా రావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ వారాంతంలో మూడు రోజుల సెలవును ఆస్వాదించనున్నారు. సెప్టెంబర్ 12 నుండి సెప్టెంబర్ 14 వరకు వరుసగా మూడు రోజుల పాటు పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు మూసి ఉంటాయి. తద్వారా విద్యార్థులు, ఉద్యోగులకు సుదీర్ఘ వారాంతం లభిస్తుంది. సెప్టెంబర్ 12న నెలలో రెండో శనివారం. దాదాపు చాలా పాఠశాలలు సెలవు ప్రకటిస్తున్నాయి. కొన్ని పాఠశాలలు మాత్రమే ఆఫ్‌డే ప్రకటిస్తున్నాయి. మరుసటి రోజు సెప్టెంబర్ 13 ఆదివారం. సాధారణంగా దేశ వ్యాప్తంగా ఉండే సెలవు. ఇక సెప్టెంబర్ 14 వినాయక చవితి. ఈ రోజు దేశ వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉంటుంది. ఈ మూడు రోజుల విరామం, పండుగ సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ సొంత ఊళ్లకు తిరిగి వెళ్లి కుటుంబంతో గడపడానికి ఒక అవకాశాన్ని కల్పిస్తుందని భావిస్తున్నారు. తమ సొంత జిల్లాలకు దూరంగా నివసించే వారు కూడా ఈ సుదీర్ఘ వారాంతాన్ని చిన్న చిన్న పర్యటనలకు ఉపయోగించుకోవచ్చు. ఈ సుదీర్ఘ వారాంతం ప్రజా రవాణాకు డిమాండ్ పెరగడానికి కూడా దారితీయవచ్చు. ప్రజలు తమ స్వస్థలాలకు ప్రయాణిస్తున్నందున ఆర్టీసీ బస్సులు, రైళ్లలో ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉంది. అవసరమైన చోట రవాణా అధికారులు అదనపు సర్వీసులను నడుపుతారని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో గణేష్ నవరాత్రికి సన్నాహాలు జరుగుతున్నాయి. నిర్వాహకులు, స్థానిక యువజన బృందాలు నివాస కాలనీలలో ప్రధాన కూడళ్లలో వినాయక మండపాలను ఏర్పాటు చేయడంలో నిమగ్నమై ఉన్నారు. గణేశ విగ్రహాలను ఎంపిక చేసి వివిధ ప్రదేశాలకు తీసుకువస్తుండగా, పండుగకు ముందు అలంకరణ, ఇతర ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. గణేశ నవరాత్రుల ముగింపును సూచించే గణేశ నిమజ్జనం సమయంలో కొన్ని ప్రాంతాలలో సెలవుల ప్రకటించవచ్చు. స్థానిక పరిస్థితులు, పండుగ ప్రాముఖ్యతను బట్టి, అధికారులు నిమజ్జన ఊరేగింపు కోసం స్థానిక సెలవు దినాన్ని ప్రకటించవచ్చు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో గణేష్ నిమజ్జనం రోజున పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సాంప్రదాయకంగా సెలవు ఇస్తారు. అయితే ఇటువంటి సెలవులు అధికారిక ప్రకటనలపై ఆధారపడి ఉంటాయి.

## మీ క్రెడిట్ కార్డ్ లిమిట్‌లో

## 90% వాడితే ఏమవుతుందో తెలుసా..?




క్రెడిట్ బ్యూరో సంస్థలు పరిగణనలోకి తీసుకునే ముఖ్యమైన అంశాల్లో క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో (సీయూఆర్) కూడా ఒకటి. క్రెడిట్ కార్డు కస్టమర్?కు అనుమితించిన పరిమితిలో ఎంత మొత్తం వినియోగించారో సీయూఆర్ తెలియజేస్తుంది. అందుకే సీయూఆర్ 30 శాతానికి మించనివ్వొద్దు.. ఈ రోజుల్లో ఎవరైనా ఏదైనా కొనాలన్నా లేదా బిల్లు చెల్లించాలన్నా, వారికి మొదటగా గుర్తొచ్చేది క్రెడిట్ కార్డే. ఎందుకంటే అది వెంటనే జేబును ఖాళీ చేయదు. కానీ చెల్లింపు తర్వాత చేయాల్సి ఉంటుంది. అయితే క్రెడిట్ కార్డుతో తరచుగా చేసే ఖర్చు ఖరీదైనది అవుతుందని మీకు తెలుసా? మీరు మీ క్రెడిట్ కార్డును తరచుగా ఉపయోగిస్తే, జాగ్రత్తగా ఉండాలి.

క్రెడిట్ కార్డ్ పరిమితి అంటే ఏమిటి?

మీ బ్యాంక్ మీ క్రెడిట్ కార్డ్‌పై రూ.100,000 పరిమితిని ఇచ్చిందని అనుకుందాం. దీని అర్థం మీరు తదుపరి బిల్లింగ్ సైకిల్ వరకు మీ కార్డ్‌పై రూ.100,000 వరకు మాత్రమే ఖర్చు చేయగలరు. అంతకు మించి కాదు. ఇలాంటి పరిస్థితిలో మీరు ఒక నెలలో మీ క్రెడిట్ కార్డుపై రూ.90,000 ఖర్చు చేస్తే, అది మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. క్రెడిట్ కార్డును అధికంగా వాడటం అనేది అప్పుపై మీ మితిమీరిన ఆధారపడటాన్ని సూచిస్తుంది. ఇది మీ సిబిల్ స్కోర్‌ను తగ్గించవచ్చు.

బిల్లులను సమయానికి చెల్లించండి:

క్రెడిట్ కార్డును ఉపయోగించేటప్పుడు, నిర్దేశించిన పరిమితిని చేరుకోవడమే కాకుండా, బిల్లును సకాలంలో చెల్లించడం కూడా చాలా ముఖ్యం. ఉదాహరణకు, మీ క్రెడిట్ కార్డు బిల్లు రూ.90,000 అనుకుందాం, మీరు కనీస మొత్తాన్ని చెల్లిస్తే, మీరు వడ్డీతో పాటు మీ జ×దీ×ూ స్కోరును కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటారు. ఇలాంటి పరిస్థితిలో ప్రతి నెలా మీ క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌ను పూర్తిగా, సకాలంలో చెల్లించడానికి ప్రయత్నించండి. దీనివల్ల మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపడటమే కాకుండా, మీ బ్యాంకు విధించే అధిక వడ్డీ ఛార్జీల నుండి కూడా మీరు తప్పించుకోగలరు. మీ కార్డ్ పరిమితిని అత్యవసర పరిస్థితుల కోసం ఉంచుకోవడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. తదుపరిసారి మీరు షాపింగ్ చేసేటప్పుడు లేదా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. మీ క్రెడిట్ కార్డును మితంగా వాడండి. మీ పరిమితిని అత్యవసర పరిస్థితుల కోసం మాత్రమే కేటాయించుకోండి.

క్రెడిట్ వినియోగం

ఇదిలా ఉండగా, క్రెడిట్ బ్యూరో సంస్థలు పరిగణనలోకి తీసుకునే ముఖ్యమైన అంశాల్లో క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో (సీయూఆర్) కూడా ఒకటి. క్రెడిట్ కార్డు కస్టమర్?కు అనుమితించిన పరిమితిలో ఎంత మొత్తం వినియోగించారో సీయూఆర్ తెలియజేస్తుంది. అందుకే సీయూఆర్ 30 శాతానికి మించనివ్వొద్దు. తక్కువ సీయూఆర్ వినియోగం కూడా క్రెడిట్ కార్డు పరిమితిని పెంచడంలో సాయపడుతుంది. అందుకే తక్కువ సీయూఆర్ తక్కువ ఉండేలా చూసుకోవాలి.

## బ్రేకులు ఫెయిల్ అయి ప్రమాదం జరిగితే

## ఇన్సూరెన్స్ వస్తుందా? సిక్కిం హైకోర్టు కీలక తీర్పు!




బ్రేక్ ఫెయిల్యూర్ వంటి యాంత్రిక లోపాల వల్ల ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ వస్తుందా? సిక్కిం హైకోర్టు దీనిపై కీలక తీర్పు ఇచ్చింది. డ్రైవర్ నిర్లక్ష్యం నిరూపితం కానప్పటికీ, కొన్ని సందర్భాల్లో బాధితులకు పరిహారం అందే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. పాలసీ నిబంధనలు స్పష్టంగా ఉండాలని, ప్రమాదం జరిగిన వెంటనే తీసుకోవాల్సిన చర్యల గురించి ఆర్టికల్ వివరిస్తుంది. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వాహనదారులకు ముందుగా గుర్తుకొచ్చేది ఇన్సూరెన్స్ క్లెయిమ్. డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం వల్లే ప్రమాదాలు జరుగుతాయని చాలామంది భావిస్తుంటారు. అయితే వాహనం బ్రేకులు అకస్మాత్తుగా ఫెయిల్ కావడం లేదా యాంత్రిక లోపం కారణంగా ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ క్లెయిమ్ లభిస్తుందా? అనే ప్రశ్నకు సిక్కిం హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది.

### బ్రేక్ ఫెయిల్యూర్ అయితే బాధితులకు పరిహారం

బ్రేకులు విఫలమవడం అనేది యాంత్రిక వైఫల్యంగా పరిగణించవచ్చని, డ్రైవర్ నిర్లక్ష్యం నిరూపితం కానప్పటికీ కొన్ని సందర్భాల్లో బాధితులకు పరిహారం అందే అవకాశం ఉందని సిక్కిం హైకోర్టు పేర్కొంది. మోటారు వాహనాల చట్టంలోని నో-ఫాల్ట్ లయబిలిటీ నిబంధనలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. అటువంటి పరిస్థితిలో, భీమా సంస్థ వాహన యజమాని బాధ్యతను భరించడంలో తన బాధ్యత నుండి తప్పించుకోకూడదని కోర్టు పేర్కొంది. బాధితుని కుటుంబానికి అంగీకరించిన నష్టపరిహారాన్ని తప్పనిసరిగా చెల్లించాలి. అయితే ఇన్సూరెన్స్ క్లెయిమ్ పూర్తిగా ఆటోమేటిక్‌గా మంజూరు అవుతుందని భావించకూడదు. ప్రమాదం జరిగిన విధానం, పాలసీ రకం, పాలసీలోని నిబంధనలు, వాహన పరిస్థితి, పోలీసుల నివేదిక తదితర అంశాలను పరిశీలించిన తర్వాతే క్లెయిమ్‌పై నిర్ణయం తీసుకుంటారు.

### పాలసీ నిబంధనలు స్పష్టంగా ఉండాలి

ఈ కేసు విచారణ సందర్భంగా, భీమా కంపెనీలు జారీ చేసే సర్టిఫికెట్లలోని అస్పష్టమైన భాషపై సిక్కిం హైకోర్టు న్యాయమూర్తి భాస్కర్ రాజ్ ప్రధాన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వాహన బీమా పాలసీల్లోని నిబంధనలు సాధారణ వినియోగదారులకు అర్థమయ్యే విధంగా స్పష్టంగా ఉండాలని సిక్కిం హైకోర్టు అభిప్రాయపడింది. పాలసీ పరిధి, మినహాయింపులు, క్లెయిమ్‌కు సంబంధించిన షరతులను అర్థం చేసుకోవడానికి వినియోగదారులు సంక్లిష్టమైన పత్రాలు లేదా వెబ్‌సైట్‌లోని అనేక పేజీలు పరిశీలించాల్సిన పరిస్థితి ఉండకూడదని కోర్టు పేర్కొంది.

### ప్రమాదం జరిగిన వెంటనే ఏం చేయాలి?

అదే సమయంలో, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (×=ణూ×) మార్గదర్శకాల ప్రకారం నిబంధనల గురించి మాట్లాడితే, ప్రతి బీమా పాలసీ మరియు సర్టిఫికేట్‌లో కవరేజ్ పరిమితి స్పష్టంగా ఉండాలి. బ్రేక్ ఫెయిల్యూర్ లేదా ఇతర సాంకేతిక లోపం కారణంగా ప్రమాదం జరిగితే ఆధారాలు కీలకంగా మారుతాయి. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి, అవసరమైన చోట ఎఫ్ఐఆర్, పంచనామా వంటి పత్రాలను పొందాలి. అలాగే ఇన్సూరెన్స్ కంపెనీకి వీలైనంత త్వరగా సమాచారం ఇవ్వాలి. వాహనం మెకానికల్ ఇన్‌స్పెక్షన్ చేయించి, బ్రేక్ సిస్టమ్‌లో నిజంగా లోపం ఉందా అనే విషయాన్ని నివేదిక రూపంలో నమోదు చేయించుకోవడం కూడా ఉపయోగపడుతుంది. ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు, వాహనం రిపేర్ అంచనాలు, ఆసుపత్రి లేదా ఇతర సంబంధిత పత్రాలను భద్రపరచుకోవాలి. ముఖ్యంగా, థర్డ్-పార్టీ పాలసీ, ప్యాకేజీ, కాంప్రహెన్సివ్ పాలసీ కవరేజ్ వేర్వేరుగా ఉండవచ్చు.

## అర ఎకరం నుండి 40 ఎకరాల వరకు

## రూ.80 లక్షల సంపాదన ఓ మహిళా రైతు సక్సెస్ స్టోరీ!



కేవలం ఆమె వ్యక్తిగత విజయ గాథ మాత్రమే కాదు. వ్యవసాయ రంగంలో మహిళలు కేవలం కూలీలుగానే కాకుండా, పెద్ద వ్యాపారాలను నడిపే నాయకులుగా కూడా రాణించగలరని ఇది చూపిస్తుంది. అవమానాలను, ఎగతాళిని అధిగమించి అర ఎకరం నుండి 40 ఎకరాలకు తన వ్యవసాయ.. వ్యవసాయంలో మహిళల పనిపై ఉన్న మూస అభిప్రాయాలను సవాలు చేస్తూ, పంజాబ్‌లోని మోగా నుండి ఒక అద్భుతమైన కథ వెలుగులోకి వచ్చింది. మన్‌దీప్ కౌర్ ఖైరా అనే మహిళ కేవలం అర ఎకరం భూమిలో వ్యవసాయం ప్రారంభించి, నేడు దాదాపు 40 ఎకరాల్లో తన సొంత వ్యవసాయ వ్యాపారాన్ని నడుపుతోంది. ఆమె ప్రయాణంలో అత్యంత విశేషమైన విషయం ఏమిటంటే ఆమె తొలుత వ్యవసాయం ప్రారంభించినప్పుడు పొలాల్లో పనిచేస్తున్నందుకు ప్రజలు ఆమెను ఎగతాళి చేశారు. కానీ ఆమె ఆ అవమానాలను తన బలంగా మార్చుకుంది. మన్‌దీప్ కౌర్‌కు కేవలం అర ఎకరం భూమి మాత్రమే ఉంది. అయినప్పటికీ, తన వ్యవసాయ కార్యకలాపాలను విస్తరించుకోవడానికి, ఆమె మిగిలిన భూమిని కౌలుకు తీసుకుంది. ఈ విధంగా దృఢ సంకల్పం ఉంటే, పరిమిత భూమిలో కూడా వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున చేయవచ్చని ఆమె నిరూపించింది. నేడు ఆమె 40 ఎకరాల విస్తీర్ణంలో అంటే ఒక పెద్ద వ్యవసాయ క్షేత్రాన్ని సాగు చేస్తోంది. ఇది కేవలం భూమిని విస్తరించుకోవడం వల్ల వచ్చిన ఫలితం కాదు, వ్యవసాయాన్ని ఒక వ్యాపారంగా చూస్తూ నిర్వహించడం వల్ల వచ్చిన ఫలితం.

### మూడు ట్రాక్టర్లు, ఏడు ట్రాలీలు, రూ. 80 లక్షల విలువైన పరికరాలు:

మన్‌దీప్ కౌర్ తన వ్యవసాయ విస్తీర్ణాన్ని పెంచుకోవడంతో పాటు, వ్యవసాయ యంత్రసామగ్రిపై కూడా భారీగా పెట్టుబడి పెట్టారు. ప్రస్తుతం ఆమె వద్ద మూడు ట్రాక్టర్లు, ఏడు ట్రాలీలు, ఇంకా అనేక ఇతర వ్యవసాయ పరికరాలు ఉన్నాయి. ఒక నివేదిక ప్రకారం, ఈ పరికరాలన్నింటి మొత్తం ఖరీదు సుమారు రూ.80 లక్షలు. ఇది ఆమె ఒక చిన్న స్థాయి నుండి ఒక పెద్ద వ్యవసాయ వ్యాపారంగా ఎలా రూపాంతరం చెందిందో స్పష్టంగా చూపిస్తుంది.

### ఎంతో మంది ఎగతాళి చేశారు:

ఒక మహిళ ట్రాక్టర్ నడుపుతూ పొలాల్లో పనిచేస్తుంటే, కొంతమంది ఆమెను ఎగతాళి చేయడం సహజం. మన్‌దీప్‌కు సరిగ్గా ఇదే జరిగింది. కానీ ఆమె వెనకడుగు వేయలేదు. ఆమె తన పనిపై నమ్మకాన్ని నిలబెట్టుకుని వ్యవసాయం కొనసాగించింది. నివేదికల ప్రకారం, నేడు అదే వ్యవసాయం ఆమెకు ఏటా సుమారు 80 లక్షల రూపాయలు సంపాదించిపెట్టే వ్యాపారంగా మారింది.

### భూమి ఉండటం కంటే అవకాశాన్ని అందిపుచ్చుకోవడమే ముఖ్యం:

పంజాబ్‌లో వ్యవసాయం కోసం భూమిని కౌలుకు తీసుకోవడం సర్వసాధారణం. కానీ మన్‌దీప్ కౌర్ కథ ఆమె పట్టుదలను తెలియజేస్తుంది. మీకు పరిమితమైన భూమి ఉన్నప్పటికీ, భూమిని కౌలుకు తీసుకుని దానిని సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ఒక పెద్ద వ్యవసాయ వ్యాపారాన్ని నిర్మించవచ్చని ఆమె నిరూపిస్తుంది. మన్‌దీప్ కౌర్ ప్రయాణం కేవలం ఆమె వ్యక్తిగత విజయ గాథ మాత్రమే కాదు. వ్యవసాయ రంగంలో మహిళలు కేవలం కూలీలుగానే కాకుండా, పెద్ద వ్యాపారాలను నడిపే నాయకులుగా కూడా రాణించగలరని ఇది చూపిస్తుంది. అవమానాలను, ఎగతాళిని అధిగమించి అర ఎకరం నుండి 40 ఎకరాలకు తన వ్యవసాయ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న మన్‌దీప్ కథ. చాలా మందికి ఆమె సక్సెస్ ఒక దర్శనమనే చెప్పాలి.

## కెనరా బ్యాంక్ ఖాతాదారులకు బ్యాడ్‌న్యూస్

## ఏటీఎం సేవల ఛార్జీలు పెంపు కొత్త నిబంధనలు ఇవే!



కెనరా బ్యాంక్ కస్టమర్‌లు తమ ఏటీఎం వినియోగాన్ని మరింత జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవడం అవసరం. అనవసరమైన ఛార్జీలను నివారించడానికి తమ నెలవారీ ఉచిత లావాదేవీల సంఖ్యను ట్రాక్ చేసుకోవాలి. డిజిటల్ బ్యాంకింగ్ పద్ధతులు, మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్.. భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన కెనరా బ్యాంక్, ఏటీఎం లావాదేవీలకు సంబంధించిన తన ఛార్జీల నిర్మాణంలో గణనీయమైన మార్పులను ప్రకటించింది. ఈ కొత్త నిబంధనలు 2026 సెప్టెంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. కస్టమర్‌లు తమ నెలవారీ బ్యాంకింగ్ అలవాట్లను, ఖర్చులను ప్రభావితం చేసే ఈ మార్పుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం.

### ఉచిత లావాదేవీల పరిమితిలో మార్పులు:

సాధారణ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాదారులకు కెనరా బ్యాంక్ ఏటీఎంలలో చేసుకునే ఉచిత లావాదేవీల సంఖ్య సవరించింది. ఇప్పటివరకు, ఒక క్యాలెండర్ నెలలో ఆరు ఉచిత లావాదేవీలు (ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలు కలిపి) చేసుకునే అవకాశం ఉండేది. అయితే, 2026 సెప్టెంబర్ 1 నుండి ఈ పరిమితి నెలకు ఐదు ఉచిత లావాదేవీలకు తగ్గిస్తూ నిర్ణయించింది. అంటే, ఒక ఖాతాదారుడు ఐదు లావాదేవీల తర్వాత చేసే ప్రతి ఏటీఎం లావాదేవీకి ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ మార్పు ముఖ్యంగా ఏటీఎంలను తరచుగా ఉపయోగించే వారికి ఆర్థిక భారాన్ని పెంచుతుంది. సీనియర్ సిటిజన్ల కోసం ఉచిత లావాదేవీల పరిమితిలో ఎటువంటి మార్పు లేదు. వారికి నెలకు ఎనిమిది ఉచిత ఏటీఎం లావాదేవీల పరిమితి యథావిధిగా కొనసాగుతుంది. ఇది వారికి కొంత ఊరటనిచ్చే అంశం.

### నగదు ఉపసంహరణ ఛార్జీల పెరుగుదల:

ఉచిత లావాదేవీల పరిమితిని దాటిన తర్వాత చేసే నగదు ఉపసంహరణ (ఆర్థిక లావాదేవీలు) ఛార్జీలు పెరిగాయి. ఇంతకుముందు ప్రతి లావాదేవీకి రూ.20 ం GST వసూలు చేయగా, ఇప్పుడు అది రూ.23 ం GST కి పెంచింది. ఇది లావాదేవీకి రూ.3 పెరుగుదల, ఇది తరచుగా అదనపు లావాదేవీలు చేసే వారికి ఖర్చును పెంచుతుంది.

బ్యాలెన్స్ సరిపోకపోతే వర్తించే పెనాల్టీలో మార్పు:

ఏటీఎం లావాదేవీలలో కస్టమర్‌లు ఎదుర్కొనే సాధారణ సమస్యలలో ఒకటి ఖాతాలో తగినంత బ్యాలెన్స్ లేకపోవడం వల్ల లావాదేవీ తిరస్కరణకు గురికావడం. ఇంతకుముందు, అటువంటి సందర్భంలో రూ.17 ం GST పెనాల్టీ విధించేవారు. 2026 సెప్టెంబర్ 1 నుండి ఈ ఛార్జీ కూడా గణనీయంగా పెరిగి రూ.23 ం GST కి చేరుకుంది. ఇది ఖాతాదారులు తమ ఖాతా బ్యాలెన్స్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతోంది.

### ఆర్థికేతర లావాదేవీల ఛార్జీలు:

ఆర్థికేతర లావాదేవీలు అంటే ఏటీఎం కార్డును ఉపయోగించి బ్యాలెన్స్ ఎంక్వైరీ చేసుకోవడం లేదా మినీ స్టేట్‌మెంట్ తీసుకోవడం వంటివి. ఈ లావాదేవీల ఛార్జీలలో ఎటువంటి మార్పు లేదు. ఉచిత పరిమితి దాటిన తర్వాత కూడా ప్రతి ఆర్థికేతర లావాదేవీకి రూ.5 ం GST ఛార్జీ యథావిధిగా వర్తిస్తుంది.

### కస్టమర్‌లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

ఈ మార్పుల నేపథ్యంలో కెనరా బ్యాంక్ కస్టమర్‌లు తమ ఏటీఎం వినియోగాన్ని మరింత జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవడం అవసరం. అనవసరమైన ఛార్జీలను నివారించడానికి తమ నెలవారీ ఉచిత లావాదేవీల సంఖ్యను ట్రాక్ చేసుకోవాలి. డిజిటల్ బ్యాంకింగ్ పద్ధతులు, మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్ వంటివి ఉపయోగించడం ద్వారా కొన్ని లావాదేవీలను ఏటీఎంలకు వెళ్లకుండానే పూర్తి చేయవచ్చు,

# సావాసం



"అమ్మగారూ.."రాజమ్మ పిలుపుతో, చేనంతా కలియ చూస్తున్న జానకమ్మ ఉలిక్కిపడింది. "ఈ మిరప చేను మాదే అమ్మగారూ! అరెకరం ఉంటది. మిర్చి ఏరడానికి కూలి మడుసులు దొరుకుతలేరు. అందరి తోటలు ఇప్పుడే కోతకొస్తయి కదా! గందుకని కైకిలికి కొద్దిమందే దొరికిండ్రు" అన్నది రాజమ్మ. మిరప తోటలో ఎర్రగా పండిన మిరపపండ్లు ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. ఊరికి దగ్గరలోనే ఉన్నది ఆ చేను. "ఏం పని లేకుండ, ఇంటికాడ ఉత్తగనే కూసుంటే ఏం తోస్తది అమ్మగారూ! పాత ఇసయాలన్నీ యాదికొచ్చి గుబులైతుంటది. జర గిట్ల అటు, ఇటు తిరుగుతా ఉంటే మదికి కాస్త ఊరట వస్తది. గందుకనే నిన్ను ఇక్కడికి తోలుకొచ్చిన" అన్నది రాజమ్మ. లింగాపురం చిన్న గ్రామం. అతని కుమారుడైన వరదాచార్యులు కూడా తండ్రితోపాటు గుడికి వెళ్లేవాడు. అలా వెళుతూ అర్చకత్వం, పౌరోహిత్యం నేర్చుకున్నాడు. ఆ ఊరిలో శ్రీవైష్ణవుల కుటుంబాలు, బ్రాహ్మణుల కుటుంబాలు మరో నాలుగు ఉన్నాయి. కాలక్రమేణా దొర ఏర్పాటు చేసిన గుడిమాన్యం, ఊరి రాజకీయాలలో హరించుకుపోయింది. తిరువెంగళాచార్యుల అనంతరం వరదాచార్యులు అర్చకత్వానికి వచ్చేసరికి.. గుడికి వచ్చే ఆదాయం శూన్యమైపోయింది. గుడిలో రోజూ దీపం ముట్టించాలన్నా.. వరదాచార్యులే తన చేతి చమురు వదిలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరదాచార్యులకు జానకమ్మతో వివాహం జరిగిన తర్వాత, కుటుంబ జరుగుబాటే కష్టమైపోయింది. గుడి అర్చకత్వంతోను, పౌరోహిత్యంతోను, ఒక కుటుంబం జీవించగలగడం చాలా కష్టమని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. ఈలోగా కొడుకు వెంకటాచార్యులు, కూతురు గోదాదేవి జన్మించారు. "ఏమండీ! ఈ అర్చకత్వంతో మనం బతకడం, పిల్లలను చదివించుకోవడం కష్టం అవుతూ ఉంది కదండీ. మన ఊర్లో ఉన్న మన బంధువులు, బ్రాహ్మణ కుటుంబాలు కూడా పట్నానికి వలస పోతున్నారు కదండీ. మనం కూడా పట్నానికి వెళ్లి బతుకుదెరువు వెతుకుందామండీ" అంటూ బతిమిలాడింది జానకమ్మ. "ఈ వరదరాజ స్వామి గుడి, అర్చకత్వం మా తండ్రిగారి కోరిక మేరకు మన కుటుంబానికి లభించిన అదృష్టం. ఇదంతా వదిలేసి, ఇప్పుడు అర్ధంతరంగా వెళ్లిపోతే ఆయన ఆత్మ శాంతిస్తుందంటావా జానకీ " అన్నాడు వరదాచార్యులు. "ఆత్మల శాంతికోసం ఆలోచిస్తే, మన ఆత్మారాముడు ఎలా శాంతిస్తాడండీ? పిల్లలకు రెండు పూటలా కడుపునిండా తిండి పెట్టుకోవాలి కదా? పట్నంలో ఏదో ఒక పని చేసుకొని బతకవచ్చు. ఈ అరుపులకు, అలికిడికి రాజమ్మ బయటికి వచ్చింది. "ఏమైందిరా మల్లిగా! అయ్యగారికి ఏమైంది?" అడిగింది రాజమ్మ. "ఏమోనత్తా! గంట కొట్టుకుంటా కొట్టుకుంటా గట్లనే పక్కకు ఒరిగిపోయిండు. ఎంత పిలిచినా పలుకుతలేదు" అన్నాడు మల్లిగాడు. "అమ్మగారూ పద.. పొయ్యి చూద్దాం" అంటూ జానకమ్మను తీసుకొని వెళ్లింది రాజమ్మ. గుడిలో అచేతనంగా పడి ఉన్నాడు వరదాచార్యులు. రాజమ్మ మల్లిగాణ్ని పంపించి, ఆ ఊర్లో ఉన్న ఆర్ఎంపీ డాక్టరును పిలిపించింది.

డాక్టర్ వచ్చి పరీక్షించాడు.

"ఇది పక్షవాతం స్ట్రోక్ లాగా ఉన్నదమ్మా ! పక్కూరు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుపోండి" అని చెప్పి వెళ్లిపోయాడు. రాజమ్మ తన భర్తను పిలిపించి, బండి కట్టించి.. అయ్యగారిని పక్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లింది. జానకమ్మ అంటే రాజమ్మకు చాలా ఇష్టం. ఇద్దరూ దాదాపు ఒకే ఈడువారు. దాదాపు ఒకే సంవత్సరం పెళ్లయి అత్తగారింటికి వచ్చారు. ఆ ఇద్దరి మధ్య స్నేహం బాగా అల్లుకుపోయింది. జానకమ్మ శ్రీవైష్ణవుల ఇంటిపిల్ల కాబట్టి.. రాజమ్మ ఆమెను ఎప్పుడూ గౌరవంగా 'అమ్మగారూ' అని పిలిస్తే.. జానకమ్మ ఆప్యాయంగా 'రాజమ్మా!' అని పిలిచేది. రాజమ్మ సహకారంతో వరదాచార్యులకు చికిత్స చేయించింది జానకమ్మ. అతనికి పక్షవాతం అని డాక్టర్లు చెప్పారు. మంచంలో ఉలుకుపలుకు లేకుండా పడి ఉన్న చెట్టంత మనిషిని చూస్తుంటే గుండెలు ఆర్చుకుపోతున్నాయి జానకమ్మకు. ఇంట్లో తిరుగుతున్న ఇద్దరు చిన్నపిల్లలను చూస్తూ ఏం చేయాలో, జీవితాన్ని ఎలా గడపాలో తెలియక దుఃఖ సముద్రంలో మునిగిపోయింది. పూజారి అక్షతలు చల్లి ఆశీర్వచనాలు పలికేవాడు. ఆ సందర్భంలో ఆ భక్తులలో కనిపించే గౌరవ మర్యాదలు చూస్తున్న వెంకటాచారికి, తన తండ్రి ఎంతో గొప్పవాడని, సాక్షాత్తూ భగవంతుడే అన్న తలంపు కలిగేది. తాము ఎంతో గొప్పవాళ్లం కాబట్టే, అలా గౌరవిస్తున్నారని భావన కలిగేది. కానీ, పక్షవాతం వచ్చి మంచాన పడిన తండ్రిని చూస్తూ ఉంటే.. అమ్మ కూలికి వెళ్లి తెచ్చిన జొన్న గటకతో కడుపులు నింపి, ఆకలి తీర్చుకుంటూ ఉంటే.. జీవితంలో మరోకోణం కూడా ఉంటుందని వెంకటాచార్యులకు అర్థమైంది. ఈ గింజలు గట్క వొండు. అయ్యగారికి, ఈ పిల్లలకు ఇంత తినిపించు. బాధపడతా కూసుంటే ఆకలి తీరదు కదా అమ్మా" అంటూ ఓదార్చి వెళ్లిపోయింది రాజమ్మ.

అప్పటికి రెండు రోజులైంది ఆ ఇంట్లో పొయ్యి రాజేసి. జానకమ్మకు ఆ గింజలే అమృతం లాగా అనిపించింది. జొన్న గటక తినడం పిల్లలకు ఎంతో కష్టమైంది. కొడుకు వెంకటాచార్యులు జొన్న గటక చూసి.. "అమ్మా! ఇది మనం తినే అన్నంలాగా లేదు కదమ్మా" అంటూ మొహం విరిచాడు. "నాన్నగారికి ఆరోగ్యం తొందరగా నయం కావాలంటే.. ఈ ఆహారమే ఇవ్వాలని డాక్టరు చెప్పాడు బాబూ. మరి నాన్నగారికి త్వరగా నయం కావాలి కదా నాన్నా" అంటూ నచ్చచెప్పింది జానకమ్మ. కష్టాల ఊబిలో ఉన్న జానకమ్మకు ఎలాగైనా సహాయం చేయాలని అనుకున్నది రాజమ్మ. కానీ ఏం చేయాలో అర్థం కాలేదు. అదే విషయం తన భర్తతో మాట్లాడింది. అతడి సలహా నచ్చింది ఆమెకు.

మర్నాడు రాజమ్మ తాను చేనుకు వెళ్లేటప్పుడు..

"జానకమ్మ గారూ! నాతోపాటు చేనుకు పోదాం రా. ఊరికెనే ఇంట్ల కూసుంటే గుబులుగ ఉంటది" అంటూ తనవెంట చేనుకు తీసుకెళ్లింది. అక్కడ ఒక గంట తర్వాత జానకమ్మకు విసుగు అనిపించింది. రాజమ్మ ఒక గంప తెచ్చి జానకమ్మకు ఇచ్చింది. "నాకు కాస్త సాయం చెయ్యండి అమ్మగారూ! ఈ పండు మిరపకాయలు తెంపి బుట్టలో వెయ్యి. ఏదో పని చేస్తా ఉంటే.. మనసు తెరిపిన పడుతది కదా!" అని ప్రోత్సహించింది. చేనులో కూలోళ్లను చూస్తూ కూర్చుంటే, నిజంగానే విసుగు చెందిన జానకమ్మకు.. కాస్త ఏదైనా పని చేస్తుంటే బావుండు అనిపించింది. తనుకూడా వాళ్లతో పాటు కూలి పనికి వెళుతున్నానని. కానీ, ఆ పని కూడా చేయకపోతే, ఆ కాసిన్ని తిండి గింజలు కూడా దొరకవనే సత్యం కూడా అవగతమైంది ఆమెకు.

ఆ విధంగా జానకమ్మను తన పరిధిలోకి తీసుకొచ్చుకున్నది రాజమ్మ.

"మీలాంటి పెద్దోల్లకు సాయపడితే మాకు పోయిన జన్మల పాపాలు పోతాయట తల్లీ" అంటూ జానకమ్మను తనవెంట కూలికి తీసుకొని పోయేది రాజమ్మ. కాలచక్రం తిరిగి పోయింది. వెంకటాచార్యులు చదువు పూర్తయ్యాక.. ప్రభుత్వ ఉద్యోగం దొరికింది. హాస్పిటల్లో రాజమ్మను చూడ్డానికి వెళ్లిన జానకమ్మ.. తన కిడ్నీని రాజమ్మకు ఇస్తానని చెప్పింది. డాక్టర్లు పరీక్ష చేసి.. ఆమె కిడ్నీ సరిపోతుందని చెప్పారు. కానీ, జానకమ్మకు ఇంట్లోంచి వ్యతిరేకత ప్రారంభమైంది.

వరదాచార్యులు, అతని వియ్యంకుడు పరమేశం దీనిని వ్యతిరేకించారు.

"తక్కువ కులం వాళ్లతో సహవాసం చేయడమే దోషం. నిత్యాగ్ని హోత్రంలాంటి మన శ్రీ వైష్ణవ కుటుంబాలకు, ఆ తక్కువ కులం వాళ్లతో సావాసం ఏమిటి? ఇంతకాలం అడిగేవాళ్లు లేరనేగా! ఇప్పుడు ఈ ఇంటికి పిల్లనిచ్చిన వ్యక్తిగా నేనందుకు ఒప్పుకోను. అసలు ఆ తక్కువ కులం వాళ్లతో స్నేహమే నాకు ఇష్టం లేదు. మనవి సంశ్రయణాలు చేసిన సంప్రదాయ కుటుంబాలు. నిత్యం పూజలు, పునస్కారాలు చేసే శ్రీ వైష్ణవులం. ఈ కుల భ్రష్టతకు నేను ఒప్పుకోను. మనవాళ్లు కిడ్నీలు కూడా అలాంటి వారికి ఇవ్వకూడదు" అంటూ ఒంటికాలు మీద లేచాడు పరమేశం. తన బిడ్డను వెంకటాచార్యులకు ఇచ్చి పెళ్లి చేశాడు కాబట్టి.. ఆ విధంగా తన ఆధిక్యతను నిలుపుకోవాలని అతని ప్రయత్నం. నివ్వెరపోయిన జానకమ్మ.. వెంకటాచార్యుల వైపు చూసింది. ఆమె కళ్లలో నీళ్లు లేవు. గత కాలంలో తాము పడిన కష్టం, రాజమ్మతో ఆమె స్నేహం, రాజమ్మ చేసిన సహాయ సహకారాలు అన్నీ కనిపించాయి వెంకటాచార్యులకు. నెమ్మదిగా లేచి వచ్చి, తల్లి భుజం మీద చేయి వేశాడు. తల్లిని దగ్గరికి పొదువుకున్నాడు. ఆమె నుదుట ముద్దు పెట్టుకున్నాడు.

"మామయ్యా! మీ ఆరాటంలో అర్థం ఉన్నది. కానీ మానవత్వం లేదు. మా నాన్నగారికి జబ్బు చేసి, మంచాన పడి ఉన్న రోజున..ఈ విషయంలో మా అమ్మ ఏ నిర్ణయం తీసుకుంటే, దానికి అందరం బద్ధులమై ఉండాలి. ఇష్టం లేనివాళ్లు ఇప్పుడే వెళ్లిపోవచ్చు" అన్నాడు వెంకటాచారి ప్రశాంతంగా.

తూటాల్లాగా వెలువడిన ఆ మాటలలో ఒక నిర్దిష్టమైన నిర్ణయం కనిపించింది. పరిమళ లోపలికి వెళ్లి బ్యాగు తెచ్చి తండ్రికి ఇచ్చి.. గుమ్మం దాకా సాగనంపి వచ్చింది. చెట్టంత కొడుకు నీకు అండగ ఉన్నడు. ఏడవకుండ్రి. కండ్లు తుడ్సుకోండి!" అన్నది రాజమ్మ. "నీ సావాసమే నాకు కొండంత అండ రాజమ్మా!" అంటూ చీర కొంగుతో కళ్లు తుడుచుకున్నది జానకమ్మ.

నెల్లుట్ల రుక్మిణి

కష్టాల్లో ఉన్నవారికి ఎలాగైనా సాయం చేయాలనే తపన.. మానవ జీవితానికి విలువను తీసుకొస్తుంది. అలాంటి తపనతో ఉన్న ఓ నిరుపేద స్నేహితురాలికి, ఆమె ఆప్యాయతకు, స్నేహబంధానికి, సామాజిక అంతరాలు అడ్డురావని చెప్పే కథ.. 'సావాసం'. రచయిత్రి నెల్లుట్ల రుక్మిణి. మనుషులను, జీవితాలను, ప్రకృతిని పరిశీలించడం.. చిన్నప్పటినుంచే అలవాటు చేసుకున్నారు. 50 ఏళ్ల కింద.. ఇల్లెందు క్రాంతి స్కూలు ప్రిన్సిపాల్‌గా పని చేసినప్పుడు.. పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేసేవారు. ఆ పిల్లల తల్లిదండ్రులతో కలిగిన పరిచయం.. వీరిలో కథలు రాయాలనే తలంపునకు కారణమైంది. వారు చెప్పిన జీవిత వెతలనే, కథలుగా మలిచేందుకు ప్రయత్నించారు. వీరు రాసిన పలు కథలు.. కొత్తగూడెం రేడియో కేంద్రంలో మూడేళ్లపాటు ప్రసారమయ్యాయి. అనేక కథలు వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. 'వెన్నెల పూలు' బాలగేయ సంపుటి, 'బతుకు ఎతలు' కథల సంపుటిని ముద్రించారు. అనేక బహుమతులు, అవార్డులు, సన్మానాలు అందుకున్నారు. నిర్మాతగా.. శ్రీ వెంకటేశ్వర మహత్యం, ఈ రాత్రి గడిస్తే చాలు చిత్రాలను నిర్మించారు.

## ఈ ఐదు నగరాలు ప్రపంచంలోనే సంపన్నమైనవి.. అన్ని సౌకర్యాలకు నెలవు..











ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పర్యాటక రంగంలో బెస్ట్, కొన్ని టెక్నాలజీలో బెస్ట్. అయితే చాల సిటీస్ మంచి జీవన వైవిధ్యం కలిగి ఉన్నాయి. అలాగే ప్రపంచంలో సంపన్న నగరాలు కూడా ఉన్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి విద్య, ఉద్యోగంతో పాటు అన్ని అనువైన సౌకర్యాల అందించే నగరాలు కొన్ని మాత్రమే ఉన్నాయి. వాటిలో టాప్ 5 నగరాలూ ఏంటి.? ఈ స్టోరీలో తెలుసుకుందామా..

**న్యూయార్క్ నగరం,** యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు.

**టోక్యో, జపాన్:** టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది.

**శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా,** సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది.

**లండన్,** లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు.

**సింగపూర్:** సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ, బలమైన బ్యాంకింగ్ దీనిని ధనవంతులు, వ్యాపారాలకు అనువైనదిగా చేస్తాయి. తక్కువ పన్ను కారణం అనేక దేశాల ప్రజలు ఇక్కడకి పని కోసం వెళ్తుంటారు.

## మజ్జిగలో చిటికెడు ఇంగువ కలిపి తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?









మజ్జిగతో కలిగే లాభాలేంటో దాదాపు ప్రతి ఒక్కరికీ తెలిసిందే, అయితే, మజ్జిగని నేరుగా తాగే బదులు ఓ పదార్థం కలిపి తాగితే బోలెడన్నీ లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంగువ శరీరంలో ఎసిడిటీని తగ్గిస్తుంది. ఇంగువ ఇమ్యూనిటీని బలపరుస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగితే ఇంగువ తాగితే చాలా మంచిది. ఇంగువలో రోగ నిరోధకత, యాంటీ ఆక్సిడెంట్లు చాలా ఎక్కువ. ఇంగువతో బీపి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగ్గా మారుతుంది. రక్తం గడ్డకట్టడం లాంటి సమస్యలు ఉండవు. దీని వల్ల స్ట్రోక్, గుండె సమస్యలు, ప్రమాదకర సమస్యలు రావు. ఇంకా మరెన్నో లాభాలు ఉన్నాయని అవన్నీ తెలియాలంటే.. పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే...

మజ్జిగలో ఇంగువ కలుపుకుని తాగితే జీర్ణక్రియకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. మజ్జిగలో కొద్దిగా ఇంగువ కలుపుకుని తాగితే గ్యాస్, ఉబ్బరం, ఎసిడిటీ సమస్యలు తగ్గుతాయి. పరగడుపున మజ్జిగ తాగితే చాలా మంచిది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇంగువ కలిపితే మరింత ఉపయోగం. ఇంగువ కలిపి తాగితే చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించే ఉపయోగపడుతుంది.





గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించేందుకు ఉపయోగపడుతుంది.

మజ్జిగలో జీర్ణవ్యవస్థ మెరుగుపర్చే ప్రో బయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇంగువ జీర్ణశక్తికి సంబంధించిన సమస్యలకు మందుగా పని చేస్తుంది. భోజనం చేసిన తరువాత చిటికెడు ఇంగువ, చిటికెడు ఉప్పును మజ్జిగలో కలిపి తీసుకుంటే పొట్టలో గ్యాస్ సమస్య గ్గుతుంది. దీనివల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది.

మజ్జిగలోని లాక్టోస్ కొంతమందికి అలర్జీలు, జీర్ణ సమస్యలకి కారణమవుతుంది. దీని వల్ల కొంతమందికి కడుపునొప్పి, విరోచనాలు, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. కడుపు నొప్పి, విరోచనాలను తగ్గించడానికి కొద్దిగా ఇంగువ కలిపి తీసుకుంటే మంచిది. మెరుగైన జీర్ణక్రియతో పాటు ఆరోగ్యం బాగుంటుంది.

మ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్నుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

ఇంగువ కలిపిన మజ్జిగ తీసుకోవటం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా మారుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో అనారోగ్యకర ఆహారం ఎక్కువగా తినకుండా ఉంటారు. ఈ కారణంగానే బరువు తగ్గుతారు. ఈ రెండింటిని కలిపి తీసుకుంటే మహిళల్లో పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పి, తిమ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్నుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

## మీ ఇంట్లో దోమలు ఎక్కువగా ఉన్నాయా..? ఈ నాచురల్ టిప్స్‌ను పాటించండి చాలు..!



వర్షాకాలం వచ్చేసింది. సీజనల్ వ్యాధులు ఇప్పటికే చాలా మందికి వస్తున్నాయి. ఈ సీజన్ లో దోమలు కూడా దాడి చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి వాతావరణం ఉంటే దోమలు వృద్ధి చెందడం చాలా సులభతరం అవుతుంది. దీంతో దోమలు పుట్టలు పుట్టలుగా తయారై మన ఇండ్లలోకి వచ్చి మనపై దాడి చేస్తాయి. రాత్రి, పగలు తేడా లేకుండా మన రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తుంటాయి. దీంతో మనకు అనేక విష జ్వరాలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. అయితే కొన్ని రకాల సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే దోమల బెడద ఉండదు. దోమలను తరిమి కొట్టవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. దోమలను తరమాలంటే ముందుగా దోమలు లేకుండా చూడాలి. ఇంటి చుట్టు పక్కల లేదా ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చేయాలి. దోమలకు ఇవే ఆవాసాలు కనుక నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చేయాలి.

### ఆయిల్స్..

చెత్తను కూడా శుభ్రం చేయాలి. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులకు చెత్తను అందించాలి. ఇక దోమలను తరిమేందుకు యూకలిప్టస్ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుంది. ఒక స్ప్రే బాటిల్‌లో కొన్ని నీళ్లను తీసుకుని అందులో కొన్ని చుక్కల యూకలిప్టస్ ఆయిల్ వేయాలి. తరువాత బాగా కలపాలి. దీన్ని దోమలు ఉన్న చోట స్ప్రే చేయాలి. దీంతో దోమలు పారిపోతాయి. సిట్రొనెల్లా ఆయిల్ కూడా ఇలాగే అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని కూడా నీటిలో కలిపి ఉపయోగించాలి. దోమలను తరిమి కొట్టడంలో వేప నూనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ లభిస్తాయి. ఇవన్నీ కూడా దోమలను తరిమికొట్టగలవు. లావెండర్ ఆయిల్, పెప్పర్ మింట్ ఆయిల్, టీ ట్రీ ఆయిల్, క్లోవ్ ఆయిల్, సినామన్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్.. ఇలా పలు రకాల ఆయిల్స్ లభిస్తాయి. వీటిలో ఏ ఆయిల్‌ను వాడినా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

### మొక్కలు..

దోమలను తరిమికొట్టాలంటే మీ ఇంట్లో కొన్ని రకాల ఇండోర్ మొక్కలను పెంచుకోవాలి. సిట్రొనెల్లా గ్రాస్ అని పిలవబడే ఓ రకమైన గడ్డిని ఇంట్లో పెంచాలి. ఇది మస్కిటో రీపెల్లెంట్ గుణాలను కలిగి ఉంటుంది. దీని వాసన దోమలకు నచ్చదు. దోమలను తరిమి కొడుతుంది. ఈ మొక్క నిమ్మ వాసన వస్తుంది. అందుకనే దోమలు పారిపోతాయి. లావెండర్ అనే మొక్కను ఇంట్లో పెంచుతున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ మొక్క నుంచి వచ్చే వాసన కూడా దోమలకు పడదు. దోమలు దూరంగా పారిపోతాయి. తులసి మొక్క ఉన్న ఇంట్లోకి దోమలు రావని చెబుతారు. కనుక తులసి మొక్కను కూడా పెంచుకోవాలి. బంతి పూల మొక్కలను ఇంట్లో లేదా ఇంటి ఆవరణలో పెంచితే దోమల బెడద నుంచి రక్షణ లభిస్తుంది. బంతిపూలు వెదజల్లే వాసన దోమలకు నచ్చదు. దోమలు దూరంగా పారిపోతాయి.

### ఈ చిట్కాలు కూడా..

పుదీనా మొక్కలను ఇంట్లో పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పుదీనా ఆకుల నుంచి వచ్చే వాసన దోమలకు నచ్చదు. అవి దూరంగా పారిపోతాయి. లెమన్ బామ్ అనే మొక్కను పెంచుతున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. దీని నుంచి వచ్చే ఘాటైన నిమ్మ వాసన దోమలకు నచ్చదు. ఇది దోమలను పారిపోయేలా చేస్తుంది. అలాగే రోజ్‌మేరీ మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇవి కూడా దోమల నుంచి రక్షణను అందిస్తాయి. కాట్నిప్, యూకలిప్టస్, వెల్లుల్లి మొక్కలను పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవన్నీ దోమలు రాకుండా చేస్తాయి. అలాగే ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో కొన్ని కర్పూరం బిళ్లలను వేసి గదిలో పెట్టాలి. దాని నుంచి వచ్చే వాసనకు కూడా దోమలు పారిపోతాయి. అలాగే ఒక నిమ్మకాయను అడ్డంగా కోసి అందులో లవంగాలను గుచ్చి గదిలో కిటికీలు లేదా దోమలు ఉండే ప్రాంతంలో పెట్టాలి. ఈ వాసనకు కూడా దోమలు పారిపోతాయి. ఇలా దోమలను తరిమి కొట్టవచ్చు.